www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 8 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

## రియల్-టైమ్ షాపింగ్ కోసం ఏఐ- పవర్డ్ లెన్స్ లైవ్‌ను లాంచ్ చేసిన అమెజాన్

ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సరికొత్త ఫీచర్‌ను అందుబాటులో తీసుకొచ్చింది. దీని ద్వారా కస్టమర్లు మరింత సౌకర్యవంతంగా, సులభం గా షాపింగ్ చేసేందుకు వీలవుతుం దని అమెజాన్ చెబుతోంది.లెన్స్‌లైవ్ పేరుతో ప్రారంభించిన ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు తమ చుట్టూ ఉన్న వస్తువులను స్కాన్ చేసి అమెజాన్‌లో కొనుగోలు చేసే వీలుంటుంది. ఇది గూగుల్ లెన్స్ మాదిరిగానే ఉంటుంది. ప్రస్తుతానికి ఈ ఫీచర్‌ను అమెరికాలోని 10 లక్షలకు పైగా ఐఓఎస్ కస్టమర్లకు అనుమతిచ్చింది. త్వరలో అందరికీ అందుబాటులోకి వస్తుందని అమెజాన్ వెల్లడించింది.

# బాధితులందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది

- వరద నష్టాలకు శాశ్వత పరిష్కారం
- కామారెడ్డి జిల్లాలో సీఎం రేవంత్ భరోసా
- వందేళ్లలో రాని వరదలొచ్చి భారీ నష్టం జరిగింది.. మళ్లీ వరదలు వచ్చి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటాం
- దీనికోసం అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి
- విపత్తు నిర్వహణలో కామారెడ్డి జిల్లాలో అమలు చేసే విధానం
- రాష్ట్రమంతటికీ విస్తరిస్తాం మీ కష్టాలు చూసి తగిన సాయం
- అందించేందుకే వచ్చా.. ఇళ్లు కూలిపోయిన పేదలకు ప్రత్యేక కోటా కింద ఇళ్లు మంజూరు చేస్తాం
- కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి అభివృద్ధి చేస్తామని వెల్లడి
- కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులతో కలిసి పర్యటన
- వరద నష్టంపై అధికారులతో సమీక్ష




కామారెడ్డి

'వందేళ్లలో రాని వరదలొచ్చి పెద్ద నష్టమే జరిగింది. తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలి. విపత్తు నిర్వహణలో కామారెడ్డి జిల్లాలో అమలు చేసే విధానం రాష్ట్రమంతటికీ విస్తరిస్తాం. ఇందుకు ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారానికి సమగ్ర నివేదిక రూపొందించాలి' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కామారెడ్డి జిల్లాలో గురువారం వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం పర్యటించి బాధితులతో మాట్లాడారు. నష్టపోయిన రైతులందరినీ - మిగతా3లో

## రాష్ట్రపతి కారుకు జీఎస్టీ మినహాయింపు?



- కొత్త వాహనం ఖరీదు రూ.3.66 కోట్లు
- రాష్ట్రపతి వాహనశ్రేణిని క్రమం తప్పకుండా అప్‌గ్రేడ్ చేస్తుంటారు
- భద్రతా కారణలరీత్యా వీటిల్లోకి విలాసవంతమైన, కస్టమ్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను మాత్రమే తీసుకొంటారు



## మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే

- కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- బీజేపీ నేతలకు అమిత్‌షా దిశానిర్దేశం
- కూటమి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అమిత్‌షా రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం

## వరద సాయం రూ.16,732 కోట్లివ్వండి

- అమిత్‌షాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న భట్టి. చిత్రంలో తుమ్మల, జితేందర్‌రెడ్డి
- తెలంగాణలో వరదలను జాతీయ విపత్తుగా గుర్తించండి
- ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5018.72 కోట్ల నష్టం
- గతేడాది రూ.11,713 కోట్ల నష్టానికీ సాయం అందలేదు
- గత, ప్రస్తుత సాయం కింద 16,732 కోట్లు అందించండి
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షాకు డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల విజ్ఞప్తి



న్యూఢిల్లీ

తెలంగాణలో ఇటీవల కురిసిన భారీ వర్షాలను జాతీయ విపత్తుగా పరిగణించి ప్రత్యేక సాయం అందించాలని కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. వర్షాలతో భారీగా పంట, ఆస్తి, ప్రాణ నష్టం జరిగిందని, కేంద్రం తక్షణమే సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో అమిత్ షా అధికారిక నివాసంలో ఆయనను కలిసి వినతిపత్రం - మిగతా3లో

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

- ముందుగా ఖరారైన షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్ పర్యటన
- ఆకస్మికంగా పర్యటనను రద్దు చేసుకున్న హెూంమంత్రి
- ఉపరాష్ట్రపతి ఎన్నిక, ఎంపీలతో భేటీ కారణంగా వాయిదా



## అదేం సీక్రెట్ కాదు..



- మోదీతో కారులో సంభాషణపై పుతిన్ ఆసక్తికర వ్యాఖ్యలు
- అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించాను

# తమకు బీఆర్ఎస్‌కు ఎలాంటి స్నేహం లేదు

- ఎంపీ డీకే అరుణపై మంత్రి వాకిటి శ్రీహరి ఫైర్..
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం కేసును సీబీఐకి అప్పగించిందని
- బీజేపీకి, బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం ఉందో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో బట్టబయలయ్యింది

మహబూబ్ నగర్

కాళేశ్వరం అవినీతిపై ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మత్స్య, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి ఖండించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలపై ప్రభుత్వం కేసును సీబీఐకి అప్పగించిందని తెలిపారు. డీకే అరుణ బీఆర్ఎస్‌ను కాపాడేందుకు సీబీఐకి అప్పగించారని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తమకు బీఆర్ఎస్‌కు ఎలాంటి స్నేహం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు.. అయితే.. బీజేపీకి, బీఆర్ఎస్‌కు ఎలాంటి సంబంధం ఉందో పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో బట్టబయలయ్యిందని మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. - మిగతా3లో



- 30 వేల మంది పోలీసులతో బందోబస్తు
- భద్రత, రవాణా కోసం 160 గణేష్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు
- నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులను, 72 కృత్రిమ కొలనులు ఏర్పాటు
- ఈ నెల 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అధికారుల అంచనా




హైదరాబాద్:

నగరంలో వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. నగర వ్యాప్తంగా 303 కిలోమీటర్ల మేర గణేష్ శోభాయాత్రలు కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. నిమజ్జనానికి సంబంధించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. నగరంలో 13 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. 30 వేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు వివరించారు. భద్రత, రవాణా కోసం 160 గణేష్ యాక్షన్ టీమ్స్ ఏర్పాటు చేయబడ్డాయని అధికారులు వెల్లడించారు. నిమజ్జనం కోసం 20 ప్రధాన చెరువులను, 72 కృత్రిమ కొలనులను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. నిమజ్జన యాత్ర మార్గాల్లో 56,187 విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసినట్లు స్పష్టం చేశారు. ఈ నెల 6న 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి తరలి వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, ఖైరతాబాద్ - మిగతా3లో

# ఆచితూచి కవిత అడుగులు

హైదరాబాద్

హడావిడిగా కవితపై గులాబీ పార్టీ సస్పెన్షన్ వేటు విధించింది. సాధారణంగా ఒక కీలక నాయకురాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కచ్చితంగా పార్టీ అధ్యక్షుడు.. కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ అవి లేకుండా సోమా భరత్ కుమార్, తక్కెళ్ళపల్లి రవీందర్రావు సంతకాలు మాత్రమే అందులో ఉన్నాయి. వారిద్దరు కూడా పార్టీకి కార్యదర్శులుగా ఉన్నారు. తనను సస్పెండ్ చేస్తూ లేఖ విడుదల చేసిన భారత రాష్ట్ర సమితి పై కవిత ఆగ్రహం వ్యక్తం చేయొచ్చు. ఇది చెల్లదంటూ పేర్కొనవచ్చు. కానీ అలాంటి పని కవిత చేయలేదు. పైగా

**సాధారణంగా ఒక కీలక నాయకురాలిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తే కచ్చితంగా పార్టీ అధ్యక్షుడు.. కార్యనిర్వాహక అధ్యక్షుడు సంతకం చేయాల్సి ఉంటుంది**

భారత రాష్ట్ర సమితి అధిష్టానం దారి తప్పినప్పటికీ.. తను మాత్రం పకడ్బందీ విధానాలతోనే బయటకు వచ్చారు. పక్కాగా రాజీనామా చేశారు. భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి ఆమె రాజీనామా చేశారు. ఆ లేఖను పార్టీ అధ్యక్షుడికి పంపించారు. శాసనమండలి సభ్యత్వానికి కూడా కవిత రాజీనామా చేశారు. స్పీకర్ ఫార్మేట్ లోనే రాజీనామా లేఖను పంపించారు.వాస్తవానికి పార్టీకి, - మిగతా3లో



# జనగాం తపన" కవితా సంకలనం హైదరాబాద్ లో ఆవిష్కరణ



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కవుల కలాల నుండి జాలువారిన సాహిత్యాన్ని ఒక దగ్గర చేర్చి ముద్రించిన "జనగాం తపన" కవితా సంకలనం హైదరాబాద్ లో గురువారం నాడు ఆవిష్కరించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్, అంతర్జాతీయ యోగా గురువు, సాధకులు, రచయిత దివంగత డాక్టర్ ప్రో.తాటికొండ వెంకట రాజయ్య సంపాదకత్వంలో వెలువడిన జిల్లా ఈ కవితా సంకలనం ఆయన సంస్మరణ సభలో ఆవిష్కరించి ఘనంగా అక్షర నివాళులు అర్పించారు. తత్వవేత్త బిఎస్ రాములు, జస్టిస్ చంద్రకుమార్,డాక్టర్ మసన చెనప్ప, వెంకటరాజయ్య సతీమణి కరుణరాణి కుమారులు డాక్టర్ అరవింద్, సందేష్,కుమార్తె శ్వేత ఆవిష్కరించారు సందర్భంగా పలువురు మాట్లాడుతూ వెంకటరాజయ్యకు ఈ తపన సంకలనం ఆవిష్కరణ సరైన నివాళి అని అన్నారు. సాహిత్య సృజన తృష్ణ కలిగిన వెంకటరాజయ్య జీవన ప్రస్థానం సాహిత్య చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో అతిత్వరలో పెద్ద ఎత్తున పరిచయసభ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సంకలనం సహ సంపాదకులు డాక్టర్ యడవల్లి సైదులు, జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక బాధ్యులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, గుండె కనకయ్య, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ మాన్యపు భుజేందర్,డాక్టర్ వేముల సదానందం,తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,కొట్టె శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# జాలిగామ భక్త బృందాన్ని సన్మానించిన రామకోటి రామరాజు

**హనుమాన్ దేవాలయ కమిటీ అభినందనీయం**

**యువత ఆధ్యాత్మికంగా ముందుండాలి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన యువత ఈ సంవత్సరం భారీ మట్టి గణపతి ప్రతిష్టకు శ్రీకారం చుట్టారు. మట్టి గణపతిని ప్రతిష్టించిన వివిధ గ్రామాలకు చెందిన భక్త బృందాలను ఎంపిక చేసి ఘనంగా సన్మానిస్తుంది గజ్వేల్ లోని రామకోటి సంస్థ. గురువారం నాడు జాలిగామలో ప్రతిష్టించిన మట్టి గణపతిని దర్శించుకొని హనుమాన్ దేవాలయ కమిటీ భక్త బృందం వారిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులందరు ఎకతాటి పైకి వచ్చి భారీ మట్టి గణపతిని ప్రతిష్టించి యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. వినాయకుల వల్ల జీవరాసికి ముప్పు ఉందని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని కోరారు. అధ్యాత్మిక రంగంలో యువత ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో పులకంటి కృష్ణారెడ్డి, రాజగౌడ్, శ్రీనివాస్, కుమ్మరి సంతోష్, చాకలి అశోక్, ప్రవీణ్, యాదవరెడ్డి, కకృష్ణ పాల్గొన్నారు.

# అడ్డతీగల బెల్ట్ దందా

**విచ్చలవిడిగా బెల్టు షాపులు**

**మండలంలో 24 బెల్టు షాపులు**

**నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్న**

**రంపచోడవరం ఎక్సైజ్ శాఖ అధికారులు**

**నాటు సారా ధ్వంసం బెల్ట్ షాపులకు సపోర్ట్**

**సామాన్యుడు అస్త్రం అడ్డతీగల :** మండలంలో అడ్డతీగల రెండు వైన్ షాపు నుండి విచ్చలవిడిగా బెల్ట్ షాపులకి మద్యం జోరుగా సరఫరా అవుతుంది. ఇంత మద్యం అక్రమంగా బెల్ట్ షాపులకి కి సరఫరా అవుతున్న రంపచోడవరం ఎక్సైజ్ శాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లు. వ్యవహరించడం పైన పలు అనుమానాలు తావిస్తుంది. ప్రభుత్వ ఆదేశాలకు జిఓ కి వ్యతిరేకంగా ఇంత మొత్తం సరఫరా జరుగుతున్న వైన్ షాపుల పైన కేసులు నమోదు చేయకపోవడం చూసి చూడనట్టుగా వ్యవహరించడం రంపచోడవరం ఎక్సైజ్ అధికారుల పనితీరు కోసమేరుపుగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు ప్రకారం గ్రామాల్లో మద్యం సరఫరా చేయకూడదని ఎక్కడ బెల్ట్ షాపులు నిర్వహించకూడదని పకడ్బందీగా ఆదేశాలను నిర్వహించిన అడ్డతీగల లో మాత్రం వీటికి వ్యతిరేక కార్యకలపాలు జరుగుతున్నాయి.. అలాగే వైన్ షాప్ లో కూడా అధిక రేట్లు అమ్మకాలు జరుగుతున్నాయి సామాన్య ప్రజలు పలుమార్లు రంపచోడవరం ఎక్స్చేంజ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఇప్పటివరకు స్పందించకపోవడం గమనాహరం.నాటుసారా బట్టీల పైన దృష్టి పెట్టిన ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులు కు మాత్రం మద్దతు ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎక్సైజ్ అధికారులు సేల్స్ ఎక్కువగా చూపించుకోవడం కోసం బెల్ట్ షాపులకి సరఫరా చేసిన వైన్ షాపులు యాజమాన్యం కి మద్దతు పలకడం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేక కార్యక్రమం చేస్తున్న అడ్డతీగల వైన్ షాపుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




# ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకం. నిరుపేదల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైనటువంటి పేదవాళ్లకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకుంది. దేశంలో ఏ రాష్ట్రంలో అవలంబించని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తుందని ఈ సందర్భంగా తెలియపరిచారు. పది సంవత్సరాలుగా రేషన్ కార్డు లేని వారికి ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అర్హులైన అందరికీ రేషన్ కార్డులను అందజేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పెంపు, 500 కే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్లు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు బీమా, రెండు లక్షల రూపాయల రుణ మాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా రైతు కూలీలకు 12 వేల రూపాయల రుణ సాయం, రేషన్ కార్డ్ లబ్ధిదారులకు 6 కేజీల సన్న బియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు,దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదు లక్షల రూపాయల రుణ సహాయంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం, బీసీలకు క్యాబినెట్ ఆమోదం ఇలా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు. పినపాక నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు అవ్వగా గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి మరో వెయ్యి ఇల్లు మంజూరు చేయాలి అని విన్నవించుకోగా అడిగిందే తడువుగా మరో 1000 ఇల్లు అదనంగా మంజూరు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఎవరు అధైర్య పడకూడదు అని విడతల వారీగా అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన వారు త్వరగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని నాలుగు ధపలుగా మీ ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ నరేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ప్రభుత్వ అధికారులు, మండల అధ్యక్షుడు నవీన్, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తరిగొప్పుల మండలంలో సిఎమ్అర్ఎఫ్ చెక్కులను పంపిణీ



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి తరిగొప్పుల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకు సంబంధించిన లబ్ధిదారులకు విలువైన సిఎమ్అర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండలం అధ్యక్షులు పింగిలి జగన్మోహన్ రెడ్డి తరిగొప్పుల మండలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్,మాజి జడ్పీటీసీ పద్మజా వెంకట్ రెడ్డి మాజి ఎంపీటీసీ జుమ్లాల్ నాయక్ ఏడేల్లి శ్రీనివాస్ రెడ్డి తాళ్లపెల్లి రాజేశ్వర్ గౌడ్ కుంభం రమేష్, బోత్తలాపర్రె మాజి సర్పంచ్ భూక్యా రవి,కమల,చల్ల రాకేష్,మరియు తదితరులు పాల్గొన్నారు

## ప్రదీప్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం



**సామాన్యుడి అస్త్రం జనగామ:** వినాయక నవరాత్రి సందర్భంగా వాస్తు గణపతి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది శ్రీ బాలాజీ స్వీట్ హౌస్ యజమాని ప్రదీప్ మరియు వారి కుటుంబ సభ్యులు స్వయంగా భక్తులకు అన్నదానం వడ్డించారు భక్తులు అన్నదానం స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలాజీ యాజమానీ ప్రదీప్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న, అందుకే ఈరోజు గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని తెలిపారు ఈ సేవా కార్యక్రమంలో శివుడి వెంకన్న, సంతోషిని తదితర భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

## జనగామ ఆరోగ్య జనగామ గా ఉండాలి

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు 5,69,500/- లక్షల సిఎమ్అర్ఎఫ్ చెక్కుల పంపిని చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం ఆరోగ్య జనగామ గా ఉండాలని కోరారు, నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ నీలిమ ఆసుపత్రి లొ ఉచిత చికిత్స కోసం రావచ్చని అన్నారు గత 4 సంవత్రాల నుండి లక్షల మందికి తమ ఆసుపత్రి లొ పూర్తి ఉచితంగా కన్సల్టెషన్ మరియు అవసరమైన వారికి శాస్త చికిత్స లు కూడా పూర్తి ఉచితంగానే అయ్యాయని కావున జనగామ నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యపరంగా ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని తెలియచేసారు

## కమలాపూర్ మండలంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన నియామకాలు

**కోవరాజు సాగర్ సాధన కమిటీ మండల అధ్యక్షులు**

SAMACHARA HAKKU CHATTAM SADHANA COMMITTEE
RTI
THE POWER TO COMMON MAN
All INDIA



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** మండల అధ్యక్షుడు కోవరాజు సాగర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పారదర్శకత, బాధ్యతాయుతమైన పరిపాలన కోసం కీలకంగా నిలిచే సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యతను వివరించారు కమలాపూర్ మండలంలో సాధన కమిటీ నియామకాలు నూతన కమిటీ లు అన్ని గ్రామాల్లో జరుగుతున్నాయి అని అన్నారు ప్రతి పౌరుడు లో జాయిన్ అవ్వడం అవసరమన్నారు. ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలో జరుగుతున్న ప్రతి అంశంపై తెలుసుకునే హక్కు కల్పించే ఈ చట్టం అవినీతి నిర్మూలన, ప్రజా సమస్యల పరిష్కారం, సమానత్వం సాధనలో ముఖ్యపాత్ర పోషిస్తుందని సాగర్ తెలిపారు. కొత్తగా ఏర్పడబోయే కమిటీ ద్వారా మండలంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చట్టపరమైన సహాయం అందజేస్తామని వారు పేర్కొన్నారు. ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని పారదర్శక సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కమిటీ కోరారు. కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాల కమిటీలు వేయబడుతున్నాయని యువత తప్పకుండ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు

# మణుగూరు ఓసి భూసేకరణ లో నిర్వాసితులకు న్యాయం చేయాలి

**దళారుల ఆగడాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి**

**సింగరేణికి నష్టం నివారించాలి**

**ఆర్డీవో అదనపు కలెక్టర్ మృణాల్ శేష్ఠ,తహాశీల్దార్ నరేష్ కి వినతి పత్రాలు అందజేసిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు**

**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు ఓసి భూసేకరణ నేపథ్యంలో దళారులు ఆగడాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలనీ నిజమైన నిర్వాసితులకు న్యాయం చేయాలనీ సింగరేణికి నష్టం నివారించాలనీ కోరుతూ ఆర్డీవో అదనపు కలెక్టర్ మృణాల్ శేష్ఠ కి, మణుగూరు తహాశీల్దార్ అద్దంకి నరేష్ కి గురువారం నాడు వినతి పత్రాలు అందజేసినట్లు మణుగూరుకు చెందిన సామాజిక సేవకుడు కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణుగూరు ఓసి విస్తరణకు సంబంధించి భూ సేకరణ జరుగుతున్నదనీ ఈ నేపథ్యంలో గ్రామసభలు కాలుష్యానికి సంబంధించిన ప్రజాభిప్రాయ సేకరణ అన్నీ కూడా ఇప్పటికే పూర్తి అయ్యాయనీ సర్వే కూడా నడుస్తున్నదనీ అయితే ప్యాకేజీ ప్రకారం గిరిజనులకు ఎకరానికి 23 లక్షల రూపాయలు నష్టపరిహారం గిరిజనేతరులకు అందులో సగం నష్టపరిహారం ఇవ్వాలని, ఇతర ప్యాకేజీలు కూడా వర్తిస్తాయి అన్నది ఆర్ఆర్ ప్యాకేజీ నిబంధనలు కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారుల ఆదేశాల ప్రకారం సింగరేణి కూడా అందుకు సిద్ధంగా ఉంది. సంబంధిత సొమ్మును డిపాజిట్ కూడా చేయడం జరిగింది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ నేతృత్వంలో ఇప్పటికే గ్రామ సభలు పూర్తి కావడంతో పాటు సర్వే కూడా జరుగుతోంది అయితే గిరిజనేతరులకు ఎకరానికి 23 లక్షల రూపాయలు నష్టపరిహారం వస్తుంది కనుక మధ్యలో కొంతమంది మధ్యవర్తుల పేరుపై మాఫియాలు తయారై గిరిజనేతరుల భూమిని గిరిజనుల పేరు పైకి బదలాయించి ఎక్కువ మొత్తంలో నష్టపరిహారం పొందేటందుకు అందులో అందరూ వాటా పంచుకునే విధంగా పెద్ద ఎత్తున మాఫియా నడుస్తున్నదన్న వార్తలు వస్తున్నాయనీ అలాగే గతంలో ఎకరానికి ఒకరు యజమానిగా ఉంటే ఇప్పుడు ఆ సంఖ్య ఒకటి నుండి పదిమందికి కూడా పెరిగాయన్న ప్రచారం జరుగుతోందని ఇందులో కొంతమంది అధికారుల పాత్ర పై కూడా అనుమానాలు లేవనెత్తుతున్నారని ఈ అంశాన్ని చూసి చూడనట్లుగా వ్యవహరిస్తే సింగరేణి సంస్థకు పెద్ద ఎత్తున ఆర్థిక నష్టం జరిగే అవకాశం ఉందనీ నిజమైన



గిరిజన గిరిజనేతర రైతులకు కూడా ఆర్థికంగా జరిగే అవకాశం ఉందని దయచేసి పత్రికల్లో వస్తున్న వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి మాఫియా పై తగు చర్యలు చేపట్టాలని ఆ వినతి పత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

# జనగామ జిల్లా జెఎసి పోరాటంతోనే సిటి స్కాన్ సేవలు ప్రారంభం

**జనగామ జిల్లా జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజుకి అభినందనలు**

**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా ప్రజలకు ఉచిత వైద్యం అందాలని, సిటి స్కాన్ పరికరం ప్రజలకు అందుబాటులోకి తేవడానికి జనగామ జిల్లా జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు ఆధ్వర్యంలో దాదాపు 9 సం,,లుగా వివిధ దశల్లో పోరాటం చేయడం ద్వారానే ఈరోజు జనగామ ప్రజలకు సిటి స్కాన్ సేవలు అదుబాటులోకి వచ్చాయని వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్ తెలిపారు సిటి స్కాన్ కోసం ముందుండి పోరాడిన మంగళంపల్లి రాజుకి జనగామ జెఎసి సభ్యులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి సభ్యులు తుంగ కౌశిక్, గట్టగళ్ల శ్రీహరి, మహ్మద్ ఇమ్రాన్, గంటి సాయి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని

**ఎంపీడీవో కార్యాలయం ముందు సీఐటీయూ ధర్నా**

**మణుగూరు సామాన్యుడి అస్త్రం:** సిఐటియు మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మణుగూరు ఎంపీడీవో కార్యాలయం ముందు 14 గ్రామ పంచాయతీ వర్కర్లు సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు గ్రామపంచాయతీ సంఘం జిల్లా నాయకుడు రంగా సదానందం మాట్లాడుతూ పారిశుద్ధ్య పనులను చేస్తున్న మా పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని వీధులు బాగుండాలంటే గ్రామపంచాయతీ వర్కర్స్ లేకుంటే ఏ ఒక్క గ్రామం కూడా శుభ్రంగా ఉండదని అటువంటి గ్రామాలు శుభ్రం చేస్తున్న మాకు పీఎఫ్ ఈఎస్ఐ తో పాటు ప్రతి నెల జీతం ఇవ్వటంలో ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని జీతాలు సమయానికి ఇవ్వకపోయినా శక్తివంతంగా గ్రామాలు శుభ్రం చేయడంలో మా పాత్ర మర్చిపోలేనిదని వారన్నారు. ఇప్పటికైనా సమాన పనికి సమాన వేతనం పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ కార్మిక గుర్తించాలని నెలకు 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని పెండింగ్ జీతాలు తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు.



అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం స్థానిక ఎంపీడీవో టి.శ్రీనివాసరావు కి అందజేశారు. శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని చెప్పారు. ఈ ధర్నాలో సీఐటీయూ నాయకులు బండారి సారిక, పి.రాములు. మంగమ్మ, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కేటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి**

**బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి**

**కార్యకర్తలకు అండగా నేను ఉంటా**

**పలువురు కాంగ్రెసు నాయకులు బీఆర్ఎస్ లో చేరిక**

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**సామాన్యుడి అస్త్రంకరకగూడెం** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని, సెప్టెంబర్ 10,11 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం కరకగూడెం మండలంలోని స్పందన గార్డెన్ నందు కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల మూడు మండలాల స్థాయి బీఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశంలో ముఖ్య ఆతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు హజరై, మాట్లాడుతూ....ఆరు హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని,ప్రజలను గాలికి వదిలేసారని ఆవేదం వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఇల్లు పేర్లతో ప్రజలను ఆశ పెడుతున్నారని,ప్రజలు ఎవరు కూడా నమ్మి మోసపోద్దని,ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ చేస్తున్న




నాటకాలని విమర్శించారు.రైతుల పండించే పంటలకు సకాలంలో ఎరువులు కూడా ఇవ్వకుండా నాయకులు ఈ ప్రభుత్వం కాలక్షేపం చేస్తున్నారని మండిపడ్డారు.కేసిఆర్ ప్రభుత్వంలో రైతులను కళ్ళల్లో పెట్టి చూసుకున్నారని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ తమ రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ,స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, జడ్పీటీసి, ఎంపీటీసీ స్థానాలను బీఆర్ఎస్ అభ్యర్థులే పూర్తి స్థాయిలో గెలుపొందేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు.పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన కొందరు నాయకులను రేగా బహిష్కరించారు.అనంతరం కరకగూడెం, ఆళ్లపల్లి మండలాల చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీని వీడి జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మూడు మండలాల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీపీలు,మాజీ జెడ్పిటిసిలు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు,సొసైటీ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్లు,అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ వాసికి గురుబ్రహ్మ అవార్డు



**సామాన్యుడి అస్త్రం వైరా :** ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామం దాసరి రమేష్ కి గురుబ్రహ్మ అవార్డు అందజేసిన , డా. జయప్రకాశ్ నారాయణన్, ఐఏఎస్. సమాజసేవ లక్ష్యంగా, గ్రామీణ ప్రాంతంలో అక్షరాష్యతను పెంచుతూ, విద్యార్థులకు పోటీ మరియు ప్రవేశ పరీక్షల కొరకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ, సుమారు 400 మంది విద్యార్థులకు గురుకుల, నవోదయ, స్పోర్ట్స్ తదితర రెసిడెన్సియల్ స్కూల్స్ లలో ప్రవేశాలు కల్పించి విద్యార్థులు ఉచిత విద్యను అభ్యశించుటకు సహకరించిన దాసరి రమేష్ సేవలను గుర్తించిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు గురుబ్రహ్మ అవార్డు కి ఎంపిక చేసి బుధవారం నాడు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం, నాంపల్లి లో అతిధులు మాజీ ఐఏఎస్ డా. జయప్రకాశ్ నారాయణన్ ల చేతుల మీదుగా ఎస్ ఆర్ ఎఫ్ అధ్యక్షులు తుమ్మ అమరేష్ అవార్డు ని అందజేశారు... దాసరి రమేష్ ని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## మహా అన్న ప్రసాద వితరణ



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** పెగడపల్లి మండలం రాజరాంపల్లి గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగుల.రాజశేఖర్ గౌడ్, సాయిని. రవీందర్, యూత్ అధ్యక్షుడు సింగిరెడ్డి. మల్లారెడ్డి,నంది రెడ్డి,సంతోష్, సాయిరాం, మనోహర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,రామకృష్ణ, కిరణ్ కుమార్, నరేష్, రవి, మనీ,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహా అన్న ప్రసాద వితరణ



**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి :** పెగడపల్లి మండలం రాజరాంపల్లి గ్రామంలో శ్రీ గణేష్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి పూజలు నిర్వహించి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నాగుల.రాజశేఖర్ గౌడ్, సాయిని.రవీందర్,యూత్ అధ్యక్షుడు సింగిరెడ్డి. మల్లారెడ్డి, నంది రెడ్డి, సంతోష్, సాయిరాం,మనోహర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి,రామకృష్ణ, కిరణ్ కుమార్, నరేష్,రవి,మనీ,మహిళలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## భద్రతండ జీపీలో ముమ్మరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇల్లు



**సామాన్యుడి అస్త్రం వైరా :** వైరా నియోజకవర్గంలోని ఏన్కూరు మండలం బద్రుతండా గ్రామపంచాయతీలోని భీమ్లా తండాలో ఇందిరమ్మ ఇల్లు శరవేగంగా కొనసాగుతున్నాయి దానిని ఇందిరమ్మ కమిటీ నెంబర్ బానోతు నాగేశ్వరరావు పరిశీలించారు ఇందిరమ్మ ఇల్లు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని ఆ గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఎన్నో ఏళ్ల మా కల నెరవేరిందని ప్రజలు సంతోషిస్తున్నారు దీనికిగాను ఇందిరమ్మా ఇల్లు భద్రతండ గ్రామపంచాయతీ లో మొత్తం 20 నుంచి 25 వరకు వచ్చాయని ఇందిరమ్మ కమిటీ సభ్యుడు నాగేశ్వరావు అన్నారు.

## శ్రీనివాస రామాంజనేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దొడ్డ రమేష్ కు గురు బ్రహ్మ అవార్డు.

**అవార్డు అందజేసిన డాక్టర్ జయప్రకాష్ నారాయణన్.**



**సామాన్యుడి అస్త్రం అశ్వాపురం:** మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను ఏకలవ్య, నవోదయ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలల ప్రవేశాలకు తోడ్పాటునందించిన అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ సేవల ను గుర్తించిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయి 2025 సంవత్సర ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుబ్రహ్మ అవార్డుకు ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో జరిగిన ప్రధానోత్సవ కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపకులు, విద్యావేత్త జయప్రకాష్ నారాయణన్ చేతుల మీదుగా గురుబ్రహ్మ అవార్డును దొడ్డ రమేష్ కు అందజేశారు. గురుబ్రహ్మ అవార్డును అందుకున్న దొడ్డ రమేష్ ను మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే టిడబ్ల్యూజే లక్ష్యం

టి డబ్ల్యు జె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు

జిల్లా మహాసభలు విజయవంతం చేయాలి

జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్



**సామాన్యుడి అస్త్రం కల్వకుర్తి** : రంగారెడ్డి జిల్లాలోని జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసమే టిడబ్ల్యూజే ఎఫ్( తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్), పనిచేస్తుందని రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు అన్నారు. బుధవారం నాడు ఆమనగల్ మండల కేంద్రంలోని శ్రీ వెంకట నరసింహ ఫంక్షన్ హాల్ లో ఆమనగల్ బ్లాక్ సాయి జర్నలిస్టుల విస్తృత స్థాయి సమావేశం బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు, ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సైదులు మాట్లాడుతూ జిల్లాలోని అందరి జర్నలిస్టుల ఉన్న సమస్యల పరిష్కారం కోసం టిడబ్ల్యూజే ఎఫ్ కృషి చేస్తుందని , గతంలోని సంఘాలకు భిన్నంగా జిల్లాలో టిడబ్ల్యూజే ఎఫ్ పని చేస్తుందని ఆయన అన్నారు. జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ జిల్లా మహాసభ ఆహ్వాన కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్ మాట్లాడుతూ ఈనెల 26న కందుకూరు మండల కేంద్రంలో రంగారెడ్డి జిల్లా స్థాయి 3 వ మహాసభలు నిర్వహిస్తున్నామని, ఈ జిల్లా మహాసభలకు జిల్లాలోని నలుమూలల్లో ఉండే జర్నలిస్టులందరూ హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మహాసభలో జిల్లాలోని జర్నలిస్టులకుండే ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డ్స్, 50% ప్రైవేట్ పాఠశాల లో రాయితీ తోపాటు పలు అంశాలతో కూడిన డిమాండ్స్ ను మహాసభ తీర్మానించవలసి ఉన్నందున ప్రతి ఒక్కరు పాల్గొని సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. బ్లాక్ సాయి సమన్వయ కమిటీ ఎన్నిక జిల్లా మహాసభలకు విజయవంతం చేసేందుకు ఆమనగల్ బ్లాక్ స్థాయిలో నూతనంగా సమన్వయ కమిటీని ఎంపిక చేశారు. సమన్వయ కమిటీకి అధ్యక్షులుగా ఎండి యున్యూస్, సభ్యులుగా డిశంకర్, నరసింహ, చంద్రశేఖర్, చాట్ల యాదగిరి, తిరుపతి ,చంద్రకుమార్, మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సైదులు, జిల్లా మహాసభ ఆహ్వానం కమిటీ చైర్మన్ సిల్వర్ సురేష్, కన్వీనర్ గణేష్, జిల్లా కమిటీ సభ్యులు యూనిస్, కోట్ల వెంకటేష్, బ్లాక్ కమిటీ అధ్యక్షులు దరువుల శంకర్, ఉపాధ్యక్షులు నరసింహ, చంద్రశేఖర్, కోశాధికారి చాట్ల యాదగిరి, జర్నలిస్టులు చంద్రశేఖర్, సప్పిడి తిరుపతి, శేఖర్, శ్రీను, తిరుపతయ్య, రాజు, యాదగిరి, ఆఫీస్, కట్ట జంగయ్య యాదగిరి, తదితరులున్నారు.

## కొనిజర్ల నూతన బిఆర్ఎస్ అధ్యక్షునిగా కిలారి కిరణ్ కుమార్



**సామాన్యుడి అస్త్రం వైరా** : కొనిజర్ల మండల బి ఆర్ఎస్ పార్టీ బోడబోతుల బాబు ఇంటి వద్ద దొడ్డపనేని రామారావు అధ్యక్షతన జరిగింది సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి పార్టీ బలోపేతం చేయడం కొరకు కార్యవర్గ కమిటీని బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ బోడబోతుల బాబు సమక్షంలో అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిఆర్ఎస్ పార్టీ కొనిజర్ల మండల నూతన అధ్యక్షులుగా కిలారి కిరణ కుమార్ ఎన్నుకోవడం జరిగింది మరియు ప్రధాన కార్యదర్శిగా పోట్లపల్లి జిడయ్య, ఉపాధ్యక్షులుగా భుక్య మీటు నాయక్ మరియు యూత్ అధ్యక్షులుగా రావు సురేష్ మరియు కార్యవర్గ సభ్యులు కాంపెల్లి సురేష్ గారు కొండబోయిన సత్యనారాయణగారూ సువర్ణ కంటి సిరియాల ధరావత్. పీ రూ ఇస్లావత్ శీను లకావత్ ప్రకాష్, దుంపల ప్రకాష్, బత్తుల వెంకటేశ్వర్లు, రేగళ్ల వెంకటేశ్వర్లు (ఆర్వి), బిఆర్ఎస్ పార్టీ కొనిజర్ల మండల గౌరవ సలహాదారులు గా దొడ్డ పమనేని రామారావు, బాడబోతుల బాబు ,పాము వెంకటేశ్వర్లు, ధరావత్ బాబులాల్ ఎన్నుకోవడం జరిగింది

## కేసీఆర్ గారి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం...



**సామాన్యుడి ఆస్త్రం వైరా** : బానోత్ మంజుల మదన్ మాల్ మాట్లాడుతూ కొద్దిరోజులుగా కవిత చేసే పనుల వలన పార్టీకి నష్టం జరుగుతుంది బీఆర్ఎస్ అంటే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ, 60 లక్షల మంది సైనికులు, నాయకులు, కార్యకర్తలు ఉన్న సైన్యం కేసీఆర్ గారు గతంలోనే చెప్పారు తప్పు చేస్తే కుటుంబ సభ్యులనైనా సహించమని చెప్పారు. కన్నకూతురు కంటే కూడా కష్టం లో పార్టీకి అండగా ఉన్న కార్యకర్తల భవిష్యత్తు ముఖ్యమని తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం పార్టీ కంటే ఎవరు పెద్ద వారు కాదనే విషయం ఈ నిర్ణయంతో స్పష్టమైంది ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డారు, ఈరోజు పార్టీ కోసం కన్న బిడ్డను కూడా వదులుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని భానోత్ మంజుల మదన్లాల్ వైరా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకురాలు అన్నారు.

# గురుః సాక్షాత్ పరబ్రహ్మ!




ఒక సామాన్య మానవున్ని ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చగల ధీర మేధావి గురువు. తొలి అక్షరం దిద్దించడం, వ్యక్తిత్వ వక్రగుణాలను సవరిస్తూ, సన్మార్గాలను చూపుతూ, అత్యున్నత స్థాయికి ఎదిగే వరకు మన వెంట నిడిచి, వెన్నెముకలా నిలిచి, నిరాశలో ఆశల విత్తులు నాటుతూ, కొవ్వత్తిలా తను కరిగిపోతూ రేపటి తరానికి దారి దీపంగా నిలుస్తూ, తడబడినపుడు ఊత కర్రగా మారగల మహోన్నత దైవ రూపం, నడిచే ఆదర్శాల నిధి గురువు మాత్రమే. పాఠ్యాంశాలను బోధిస్తూ, వెన్నుతట్టి నడక, నడతల్ని నేర్పుతూ, జ్ఞానోదయాన్ని కలిగించగల నిస్వార్థ జీవి ఉపాధ్యాయుడు. ఢిల్లీకి రాజైన సద్గురువుకు పాదాభివందనం చేసేది భాధ్యతగల శిష్యుడే. పెరిగే మొక్కకు ఊత కర్ర ఉపాధ్యాయుడు. భగవంతుడితో భక్తుడి సంబంధం లాంటిదే గురు శిష్యుల పరమ పవిత్ర సంబంధం. గురువులు సృష్టి కర్త వంటి వారు. విద్యార్థికి జ్ఞానాన్ని అందించి, కొత్త విషయాలను నేర్పించే పాత్రను పోషిస్తారు. గురువు మార్గ నిర్దేశనం చేస్తూ, మోక్షం వైపు నడిపిస్తారు. గురువు పరంధాముడు, అజ్ఞాన చీకట్లను చిదిమేసి జ్ఞానోదయం కలిగించే వారు. గురువు పరివర్తకుడు, భవిష్యత్తు తీర్చిదిద్దే మేధావి. ఉపాధ్యాయుడు రేపటి తరం నిర్మాతలు. తరగతి గదుల్లోనే జాతి నిర్మాణం జరుగుతుంది. గురువుకను నమ్మిన శిష్యుడికి ఎదురుండదు. గురువు ప్రాధాన్యాన్ని గుర్తించిన డా: సర్వేపల్లి రాధాకృష్ణన్ సూచన మేరకు తన పుట్టిన రోజును భారతదేశ “జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం (నేషనల్ టీచర్స్ డే)”గా పాటించడం 1992 నుంచి ఆనవాయితీగా మారింది. విజ్ఞానం, లోక జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, వివేకం, విద్యాబుద్ధులు, శాస్త్రీయ దృక్పథం, మంచి అలవాట్లు, ప్రేరణ కల్పించడం, పొరపాట్లను నిర్దయగా సవరించడం, కెరీర్ నిర్మించడం లాంటి బహుముఖీల లక్ష్యాలను మదిలో నింపుకొని తమ విధులను సక్రమంగా, పవిత్రంగా నిర్వహించే గురువులు శిష్యుల దృష్టిలో బ్రహ్మ సమానులే. పుస్తకాల్లో పాఠాలను మాత్రమే బోధించే వారు సాధారణ ఉపాధ్యాయులు. పాఠ్యాంశాలతో పాటు హృదయపూర్వకంగా విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడే మహాముభావులు మాత్రమే సద్గురువులు. పిల్లల్లో దయ, కరుణ, ఉత్సుకత, ధైర్యం, ఆత్మ విశ్వాసం, క్రమశిక్షణ అనబడే విత్తులు నాటి నీడనిచ్చే మహా వృక్షాలుగా మార్చగల మహోన్నతులు సద్గురువులు. ఓపిక, బేషరతు త్యాగాల ప్రతిరూపం ఉపాధ్యాయులు. 05 సెప్టెంబర్ 1888 రోజున తికుత్తని, తమిళనాడులో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన రాధాకృష్ణన్, చిన్నతనం నుంచే అత్యుత్తమ విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. పాఠశాల విద్య అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో ఉన్నత విద్య పూర్తి చేశారు. అనంతరం మైసూర్ యూనివర్సిటీ, కలకత్తా యూనివర్సిటీల్లో అధ్యాపకుడిగా సేవలు అందించిన పిదప ఆంధ్ర, ఢిల్లీ, బెనారస్ హిందూ యూనివర్సిటీలకు విసిగా సేవలు అందించారు. ఆక్సఫర్డ్, చికాగో యూనివర్సిటీలతో పాటు యునెస్కో బోర్డులో తన సత్తా చాటారు. డా: రాధాకృష్ణన్ అద్వితీయ మేధో సంపత్తిని గుర్తించిన భారత ప్రభుత్వం 1952లో భారత ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేసుకోవడం జరిగింది. అదే క్రమంలో 1954లో దేశ రెండవ రాష్ట్రపతిగా 1967 వరకు విశేష సేవలు అందించారు. యునెస్కో చొరవతో 05 అక్టోబర్న ప్రతి ఏట “ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం” జరుపుకోవడం కూడా కొనసాగుతున్నది. 1954లో భారత రత్న స్వీకరించిన రాధాకృష్ణన్, 16 పర్యాయాలు నోబెల్ సాహిత్య బహుమతికి, 11 సార్లు నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ అయ్యారు. ఫిలాసఫీలో లోతైన పరిజ్ఞానం కలిగిన రాధాకృష్ణన్, తన జీవితకాలంలో పలు ప్రఖ్యాత పుస్తకాలు రచించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం వేదికగా మన గురువులకు కృతజ్ఞతలు తెలపడం, వారి దీవెనలు పొందడం, వారిని మనస్ఫూర్తిగా సన్మానించడం, సుదూర ప్రాంతాల్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రేమపూర్వకంగా ఉత్తరాలు రాయడం, విద్యాలయాల్లో సెల్ఫ్ గవర్నమెంటు డే పాటించడం, వారి సేవలను కొనియాడడం, విద్యాలయాల్లో పలు పోటీలను నిర్వహించడం లాంటి పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుంది. నిస్వార్థ ప్రేమ, గౌరవం, కృతజ్ఞతలను తెలు పడానికి ఈ వేదిక ఎంతగానో ఉపకరిస్తుందని గమనించాలి. కంచే చేనును మెసినట్లు, నేటి ఉపాధ్యాయుల్లో కొందరు విధులను నిర్లక్ష్యం చేయడం, విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించడం, విధి నిర్వహణలో ఆల్కహాల్ సేవించడం, కాలక్షేపం కోసం ఉద్యోగం చేయడం, అభ్యంతరకరంగా ప్రవర్తించడం అత్యంత విచారకరం. రేపటి తరం నిర్మాతలుగా నేటి ఉపాధ్యాయులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించి డిజిటల్-ఏఐ తరగతి గదుల్లో సాంప్రదాయంతో బోధనలు చేయడానికి ముందుకు రావాలని, ప్రతి విద్యార్థిని బాధ్యతగల పౌరులుగా మార్చడానికి కృషి చేయాలని కోరుకుందాం.

## జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధి దారులకి సిఎమ్అర్ఎఫ్ చెక్స్ అందచేసినా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం జనగామ** : జనగామ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధి దారులకి సిఎమ్అర్ఎఫ్ చెక్స్ అందచేసినా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్స్, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామాలలో నాటు సారా పేకాట రాయుళ్లకు. నిర్మూలించేది ఎప్పుడు?

ఇష్టానుసారంగా నాటు సారా తయారు




**సామాన్యుడి అస్త్రం వైరా** : మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో నిషేధిత నాటు సారా తయారీ నిర్వహిస్తున్నారు. అలాగే పేకాట కూడా ఇష్టానుసారంగా డబ్బులు వేసుకొని గ్రామాలలో ఆడుతున్నారు. అధికారులు ఎన్నిసార్లు హెచ్చరించిన మానని వైనం. నాటు సారా అనేది లేదని అనుకున్న సమయంలో గ్రామాలలో తెలియకుండా రాత్రిపూట నాటు సారాను తయారు చేస్తున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు పేకాటను కూడా ఆపకుండా ఆడుతున్నారు దీనిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఆ గ్రామాలకు ఉక్కు పాదం వేయాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో అన్ని గ్రామ పంచాయతీలలో తయారు చేస్తున్నారు త్వరలో ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి ఎలక్షన్లు ఉండగా నేపథ్యంలో. ఈ నాటు సారా, పేకాటను వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని ప్రజల ఆరోగ్యాల పట్ల శ్రద్ధ వహించి చెడు మార్గంలో వెళ్లకుండా చూడాలని గ్రామవాసులు మండల వాసులు కోరుతున్నారు.నాటు సారా మరియు పేకాట స్థావరాలపై పోలీసులు ఎప్పుడు ఉక్కు పాదం వేస్తారు. నాటు సారా తయారుచేసి వాళ్ళ సంపాదనను లక్షలలో మార్పిడి చేస్తున్నారు తెలియకుండా రాత్రిపూట తయారు చేసి గ్రామాలలో అమ్ముతున్నారు పట్టపగలే కొంతమంది త్రాగి శరీరాన్ని మత్తు పదార్థాలతో ఆగం చేసుకుంటున్నా కొంతమంది వ్యక్తులు కుటుంబాలు పాడైపోతున్నాయి అయినాను వదలకుండా కొంతమంది త్రాగి త్రాగి మరణిస్తున్నారు ఎప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలని కొంతమంది ఆవేదనను వ్యక్తం చేశారు.

## పత్రికల పంపిణీలో పేపర్ బాయ్స్ నిరుపమాన సేవలు

ఆధునిక సమాజంలో ప్రింట్ మీడియా కన్నా సోషల్ మీడియా వేగవంతంగా ముందుకు సాగుతోంది. స్మార్ట్ ఫోన్ లు అందుబాటు లోకి వచ్చాక డిజిటల్ యుగంలో సామాజిక, డిజిటల్ మాధ్యమాల ప్రభావం నానాటికీ పెరిగిపోతోంది. అప్డేట్స్ తో వాట్సాప్, ఫేస్ బుక్, ట్విట్టర్ మాధ్యమాల ద్వారా విషయం వెనువెంటనే బహిరంగం అవుతుండగా, ప్రింట్ మీడియా వాటి వేగానికి, టెక్నిక్స్ కు పోటీ పడలేక పోతోంది. లైవ్ వీడియోలతో వస్తున్న అంశాలు, బ్రేకింగ్ న్యూస్ కోసం అధిక సంఖ్యాకులు ప్రభావితులు అవుతున్నారన్నది వాస్తవం. నేటి వార్త తెల్లవారి మార్కెట్ లోకి ప్రచురితం అయి వచ్చే సాంప్రదాయ పత్రికల కోసం చాలామంది ఎదిరి చూసే పరిస్థితులు కనిపించడం బాధాకరం. ఒకనాడు నిత్యం ప్రపంచంలో ఏ మూల ఏమి జరిగినా ప్రజలకు వార్తా పత్రికలు మాత్రమే చెరవేసేవి. ప్రభుత్వాలకు ప్రజలకు మధ్యవర్తిత్వం వహిస్తూ వారథులుగా పత్రికలు పని చేసేవి. ప్రజా బాహుళ్యానికి నిత్యం చైతన్య పరుస్తూ, ప్రగతికి బాటలు వేసేవి. అలాంటి స్థితిలో పత్రికలు పాఠకునికి చేర్చడంలో కీలక పాత్ర పోషించింది నిస్సందేహంగా పేపర్ బాయ్. తొలి పేపర్ బాయ్గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. నియమిత స్థలాల్లో పాత్రికేయులు ఆహరహం శ్రమించి, సేకరించి పంపిన వార్తలను ఉప సంపాదకులు సరిచేసి, సంపాదకుని ఆమోద ముద్ర పడిన తర్వాత ముద్రణకు రంగం సిద్ధం చేశాక, ముద్రిత దిన పత్రికలను పాఠకులకు చేరవేయడం లో పేపర్బాయ్ల కష్టాలు, ఇబ్బందులు అందరికీ తెలిసిందే.

# దాతృత్వానికి ప్రతీక

అమ్మ అంటే త్యాగం. అమ్మ అంటే నమ్మకం. అమ్మ అంటే కరుణ. అమ్మ అంటే అనంతమైన ప్రేమ. కన్న తల్లి బిడ్డల కడుపు చూస్తుంది. అమ్మ చేతి స్పర్శ విశ్వాసాన్ని కూర్చే ఔషధం. ప్రేగు బంధం పెనవేసుకున్న అమ్మకు మించిన దైవం లేదు. అమ్మ హస్తం అమృత తుల్యం. కన్న తల్లి ప్రేమను కురిపించడం సర్వసాధారణం. అమ్మ కాని అమ్మలు కూడా తల్లిని మరిపించి, సకల సపర్యలు చేస్తే అదో అద్భుతం, కనివిని ఎరుగని విశేషం. అవసరార్థులు, ఆకలితో అలమటించే అభాగ్యులు, తీవ్ర రోగాల బారిన పడి జీవచ్ఛవంలా బతుకులను ఈడుస్తున్న కడు పేదలకు తానే కన్న తల్లిగా మారి, సకల సపర్యలు చేసి, వారి ముఖాల్లో చిరునవ్వులు చూడగలగడం ఆమెకే సొంతం. ఆమె జీవితం అవసరార్థులకే అంకితం. ఆమె ఓ ప్రపంచ శాంతిదూత, ఓ ఆపన్నహస్తం, స్వచ్ఛంద నేస్తం. ఆమె ఎవరో కాదు పేరులోనే తల్లిని ఇముడ్చుకున్న మహోన్నత మహిళ, మదర్ థెరిస్సా. అసాధారణ, అత్యుత్తమ శ్రేణి మహిళ మదర్ థెరిసా పేద బడుగు బలహీన వర్గాల శ్రేయస్సుకు పాటుపడిన కారణంగా ప్రపంచ దాతృత్వ గుణానికి ప్రతీకగా నిలిచిన నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మదర్ థెరిసా వర్ధంతి సందర్భంగా 2012 నుంచి ప్రతి ఏట 05 సెప్టెంబర్ రోజున “అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ)” పాటించారని ఐరాస

### కొడవటంచ ఆలయ అభివృద్ధి పనులను

# యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి

**గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై చర్చ.**

**ఆలయ పునఃప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానన్న ఎమ్మెల్యే..**

**కొడవటంచ ఆలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం..**



**జయశంకర్ భూపాలపల్లి :** కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అధికారులకు, గుత్తేదార్లకు సూచించారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలోని వేడుకల మందిరంలో ఆలయ చైర్మన్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్, దేవాదాయశాఖ, పీఆర్, ఆర్ అండ్ బీ, టూరిజం, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు రేగొండ ఎమ్మార్వో, ఎంపీడీవో, గుత్తేదారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంనకు ముందు ఎమ్మెల్యే బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం జరిగిన సమీక్షా సమావేశంలో ఆలయంలో జరుగుతున్న వివిధ పనుల పురోగతిపై అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గర్భగుడి, అన్నదాన సత్రాలు, క్యూలైన్లు, విమాన గోపురం, అర్థమండపం, ఆర్చి తదితర పనులపై రివ్యూలో చర్చ జరిపారు. అదేవిధంగా, మరో మూడు నాలుగు నెలల్లోపు అన్ని పనులు పూర్తయితే ఆలయ పునఃప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. దాదాపు వంద ఏళ్ల కిందట స్వామివారికి ఆలయాన్ని నిర్మించారని, ఆలయాన్ని పట్టించుకునే నాథులు లేక ఇన్నాళ్లు నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.12.15 కోట్లతో ఆలయంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో ప్రధానంగా విమాన గోపురం అర్థ మండపం, మహా మండపం పునర్నిర్మాణానికి రూ.3.77 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. అద్దాల మండపం కోసం రూ.5 లక్షలు, అల్వార్ నిలయానికి రూ.1.10 లక్షలు, పాకశాల భవనానికి రూ.7.5 లక్షలు, క్యూలైన్ల నిర్మాణానికి రూ.30 లక్షలు, అన్నదాన సంత్రానికి రూ.40 లక్షలు, ఆలయంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి రూ.15 లక్షలు, భక్తుల బస కోసం రూ.5.5 లక్షలు, రూ.50 లక్షలతో చుట్టూ కాంపౌండ్, తాగునీటి ట్యాంక్ కోసం రూ.30 లక్షలు, ఈవో, ఇతర అధికారుల ఆఫీస్ కోసం రూ.50 లక్షలు, అర్చకుల వసతి గృహాలకు రూ.50 లక్షలతో ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గణపురం మండలం బుద్దారం గ్రామం నుండి కొడవటంచ గ్రామం వరకు నిర్మాణంలో ఉన్న రెండు వరుసల రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆ శాఖ అధికారులకు సూచించారు. రేగొండ పోలీస్ స్టేషన్ వద్ద అసంపూర్తిగా ఉన్న ఆర్చి పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ఆర్చిని ప్రారంభించబోతున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.

# గణనాథుల నిమజ్జనం ఘనంగా జరుపుకోవాలి



**వనపర్తి :** జిల్లాలో ఈనెల 5వతేదీన వినాయక నిమజ్జనాలు భక్తిప్రపత్తులతో పరస్పర సహకారంతో శోభాయాత్రలు నిర్వహించి, గణపయ్యలకు జిల్లావ్యాప్తంగా ఘనమైన వీడ్కోలు పలుకుదామని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు. గణేశ్ నవరాత్రులు ముగించుకొని వనపర్తి జిల్లాలో వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా, ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత, బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గురువారం రోజు వనపర్తి పట్టణం నల్లచెరువు వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను జిల్లా ఎస్పీ ఇతర ప్రభుత్వశాఖల అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పోలీసుశాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు, ఇతర ప్రభుత్వశాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు, ఫ్లడ్ లైట్లు, క్రేన్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు. అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు త్వరితగతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్రలో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల, లారీలపై, ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు. నిమజ్జనం సమయంలో, క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు .నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు. నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసువారి సూచనలను పాటించాలని కోరారు. చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వెంకటేశ్వర్లు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్, శ్రీనివాస్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, మున్సిపల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇంకెన్నాళ్లు బీఆర్ఎస్‌కు దోచిపెడతారు?

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లోని గ్రానైట్ అసోషియేషన్ నాయకులకు ఝలక్ ఇచ్చారు. 20 ఏళ్లుగా గ్రానైట్ వ్యాపారులంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారని, ఇంకెన్నాళ్లు దోచిపెడతారని ప్రశ్నించారు. ఒక్కో గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణం నుండి సభ్యత్వం పేరుతో గ్రానైట్ అసోసియేషన్ రూ.10 లక్షల నుండి రూ.50 లక్షలదాకా వసూలు చేసిందని, ఆ సొమ్మును ఏం చేశారని చెప్పాలన్నారు. గ్రానైట్ వ్యాపారుల నుండి వెయ్యి కోట్లు తీసుకున్నట్లు నాపై కొందరు దుష్ప్రచారం చేస్తూ నిందలేసినా ఖండించలేదని అన్నారు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు తొలుత మానకొండూరు చెరువు వద్దకు వచ్చారు. అక్కడ గ్రానైట్ అసోసియేషన్ నాయకులు తిరుపతి గౌడ్ తోపాటు మరికొందరు నాయకులు ఎదురుపడ్డారు. ప్రధాని మోదీ చైనా పర్యటనకు వెళ్లొచ్చాక వ్యాపార సంబంధాలు మెరుగుపడ్డాయని, గ్రానైట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉందని గ్రానైట్ అసోసియేషన్ నేతలు చెప్పారు. ఆ వెంటనే సంజయ్ స్పందిస్తూ మరి కనీసం ప్రెస్ మీట్ పెట్టి మోదీకి థ్యాంక్స్ అయినా చెప్పారా? ఎందుకు చెప్పలేదు? గత 20 ఏళ్లుగా మీరంతా బీఆర్ఎస్ కు దోచిపెడుతూనే ఉన్నారు. మీలో కొందరు వ్యాపారాల కోసం రాజకీయాలను వాడుకుంటున్నరు. కొందరు రాజకీయ నాయకులై వ్యాపారాలను పెంచుకుంటరు. వచ్చిన సొమ్ముతో రాజకీయాలు చేస్తారు. మాలోంటోళ్లను ఓడగొట్టాలని చూస్తరు. అని చురకలంటించారు. గ్రానైట్ అసోసియేషన్ నుండి బండి సంజయ్ కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడంటూ గతంలో జరిగిన దుష్ప్రచారాన్ని ఈ సందర్భంగా సంజయ్ వారి వద్ద ప్రస్తావించారు. ఏనాడైనా మీరు నాకు ఒక్క రూపాయి అయినా ఇచ్చారా? నేను గెలిచిన తరువాత కూడా మీలో ఒక్కరైనా నా దగ్గరకు వచ్చి కనీసం బొకే అయినా ఇచ్చారా? ఒక్క స్వీటు ముక్క కూడా తిన్పించలేదు కదా. కానీ బయట మాత్రం కొందరు నాకు 700 కోట్ల రూపాయలు ఇచ్చానని నిందలేస్తుంటే మీ అసోసియేషన్ కనీసం ఖండించలేదు. పైగా వందల కోట్ల రూపాయలను బీఆర్ఎస్ కు దోచి పెట్టి ఆ పార్టీని ఇంకా సాదుతున్నరు. కానీ సమాజానికి సేవ చేయాలనే ఆలోచన మాత్రం మీకు రావడం లేదు. అని వ్యాఖ్యానించారు.

ఆ తరువాత అక్కడి నుండి చింతకుంట చెరువు వద్దకు వచ్చి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతుండగా మల్లిఖార్జున మధుతో కలిసి కొందరు గ్రానైట్ వ్యాపారులు అక్కడిక వచ్చారు. మళ్లీ వాళ్లను ఉద్దేశించి గ్రానైట్ అసోసియేషన్ కేంద్రానికి చెల్లించింది రూ. 300 కోట్లకు మించి లేదు. బయటకు పోయి మాత్రం వెయ్యి కోట్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు. గ్రానైట్ కటింగ్ మిషన్ దుకాణాల నుండి సభ్యత్వం పేరుతో ఒక్కో దుకాణం నుండి రూ.10 లక్షల నుండి రూ.50 లక్షల దాకా గ్రానైట్ అసోసియేషన్ వసూలు చేసింది. దాదాపు 350 నుండి 500 షాపుల దాకా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం ఉంది. మరి ఆ సొమ్మును ఏం చేశారు? సమాజానికి ఏమైనా సేవ చేశారా? గణేశ్ పండుగ సందర్భంగా గల్లీగల్లీలో గణేష్ మండపాలు పెడతారు. కనీసం తట్టెడు మట్టి పోశారా? కరెంట్ బిల్లులైనా కట్టారా? అధికారులు, పోలీసులు సొంతంగా ఖర్చు పెట్టుకుని తిండి తింటూ రాత్రింబవళ్లు డ్యూటీ చేస్తారు. అట్లాంటి వాళ్లకు భోజన, మంచి నీళ్ల సదుపాయాలైనా కల్పించారా? అవేమీ చేయరు. మరి వసూలు చేసిన కోట్ల రూపాయలను ఏం చేశారు? తీస్తా. ఆ లెక్కలన్నీ త్వరలోనే బయటకు తీస్తా..అని అన్నారు. దీంతో ఖంగుతిన్న దీంతో ఖంగుతిన్న గ్రానైట్ అసోసియేషన్ నాయకులు సమాజానికి సేవ చేస్తామని అందులో భాగంగానే గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. త్వరలోనే మోదీకి సైతం థ్యాంక్స్ చెబుతామని, గ్రానైట్ అసోసియేషన్ పేరుతో సమాజానికి సేవా కార్యక్రమాలు చేస్తామని చెప్పారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ ఎవ్వరికీ పైసలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే పరిస్థితిని కల్పిస్తానని, సమాజానికి సేవ చేసే కార్యక్రమాలు చేయాలని సూచిస్తూ ముందుకు సాగారు.

## గణనాథుడి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎస్సై దివ్య



**జయశంకర్ భూపాలపల్లి :** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశుడిని స్థానిక కొత్తపల్లిగోరి ఎస్సై దివ్య దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు గ్రామస్తులకు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై దివ్య మాట్లాడుతూ... ప్రజలందరి ఐక్యతతో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తుల ఐక్యతకు, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. అందరూ శాంతి, సౌభ్రాతృత్వంతో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకుంటూ, విజయవంతం చేయాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై దివ్య కు కమిటీ మహిళా సభ్యులు చిరిపోతుల లక్ష్మీ, బిళ్ల రజిత, పనాస రమ, కానిగంటి రమ, కసుబోసుల జ్యోతి, పంచగిరి వనమాల తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు.

## డాక్టర్లు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలి

**భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం**



**జయశంకర్ భూపాలపల్లి** ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేసే డాక్టర్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందించాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించడం, ఖాళీగా ఉన్న సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఆసుపత్రి పర్యవేక్షకులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, వైద్య సిబ్బందితో సౌకర్యాలు కల్పన, సిబ్బంది నియామకం, మెరుగైన వైద్య సేవలకు అధునాతన పరికరాలు ఏర్పాటు తదితర అంశాలపై ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... వైద్యులు నిబద్ధతతో పనిచేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తద్వారా జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు వస్తాయన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ అత్యంత ప్రధానమని స్పష్టం చేశారు. 24 గంటలు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి అవసరమైన సిబ్బంది నియామకానికి, పరికరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రిలో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. మహారాష్ట్ర నుండి ప్రజలు వైద్య సేవలకు వస్తుంటారని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలని ఆసుపత్రిలో ఉన్న సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, క్లీనింగ్ బాగా లేదని అన్నారు. మురుగు నీరు నిల్వలు లేకుండా డ్రైనేజీ పనులు చేపట్టి నీళ్లు బయటికి పంపేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. సేవలకు ప్రజలు పెద్దఎత్తున వస్తున్నందున శానిటేషన్ పనులు నిర్వహణకు అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించేందుకు అవసరమైన సిబ్బంది నియామకానికి కావలసిన విభాగాల ప్రత్యేక వైద్యులను నియమిస్తామని తెలిపారు. ఇప్పటికే సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో సి.టి స్కాన్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని త్వరలోనే సి.టి స్కాన్ మిషన్ ను ప్రారంభించి రోగులకు సేవలు అందుబాటులోకి తెస్తామని అన్నారు.

## సెయింట్ ఆన్స్ ఇంక్యూబేషన్ ఫౌండేషన్ ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్:** మెహదీపట్నం సెయింట్ ఆన్స్ కాలేజ్లో సెయింట్ ఆన్స్ ఇంక్యూబేషన్ ఫౌండేషన్ (ూంఎఈ) ను రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ సూపీరియర్ జనరల్, స్కూల్స్ ం కాలేజెస్ అధ్యక్షురాలు రెవ. మదర్ జనరల్ అంతోనమ్మ రిబ్బన్ కట్ చేసి వేడుకను ఆరంభించారు. గౌరవ అతిథి ప్రొఫెసర్ గడ్డం నరేష్ రెడ్డి (ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ మరియు వాణిజ్య విభాగ డీన్, ఎఅఎచిజ) ూంఎఈ లోగోను ఆవిష్కరించగా, "స్టార్టప్ ప్రీమియర్ ఇన్సోలాంచ్" ను హైదరాబాద్ ప్రావిన్షియల్ సూపీరియర్ రెవ. సిస్టర్ డి. అన్ రోస్ ప్రారంభించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ డా. సిస్టర్ ఎ. విజయ రాణి మాట్లాడుతూ, "ూంఎఈ ద్వారా విద్యార్థినులు, అధ్యాపకులు వ్యాపార రంగంలో కొత్త ఆలోచనలతో ముందడుగు వేసేందుకు ప్రోత్సాహం అందుతుంది" అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "సెయింట్ ఆన్స్ కాలేజీ ఫర్ ఉమెన్లో ఇంక్యూబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ కేంద్రం విద్యార్థినులకు మంచి శిక్షణను అందించి, ఉపాధితో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. కాలేజీకి ఎప్పుడైనా అవసరమైతే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది" అని తెలిపారు. అలాగే, కాలేజీ ఔఅఅ విభాగం ఇచ్చే శిక్షణ, విద్యార్థినులకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ నిపుణులు, ఇంక్యూబేషన్ సెంటర్ కన్వీనర్ డా. సుమ రెడ్డి, కో-కన్వీనర్ నీరజతో పాటు పలువురు పాల్గొన్నారు

## వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది

**ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది**

**కామారెడ్డి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కామారెడ్డి జిల్లా వరద ప్రాంతాల్లో పర్యటించారు. స్థానికులతో మాట్లాడారు. సీఎం మాట్లాడుతూ వందేళ్లలో ఎప్పుడూ రానంత వరద వచ్చింది. ప్రభుత్వం మిమ్మల్ని కచ్చితంగా ఆదుకుంటుంది. మీ ఎమ్మెల్యే మదన్ మోహన్ మీకు అండగా నిలిచి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా చూశారని అన్నారు. కష్టం వచ్చినపుడు అండగా ఉండే వాడే నాయకుడు. మీకు అండగా ఉండి ఎమ్మెల్యే అడ్డుకున్నారు. కష్టాల్లో ఉన్నపుడు ప్రజలకు తోడుగా ఉండాలని నాయకులకు సూచిస్తున్నా. వరదలకు మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు దెబ్బతిన్నాయి . పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడి మిమ్మల్ని కాపాడింది. తక్షణమే తాత్కాలిక మరమ్మతులు చేశాం. ప్రత్యక్షంగా మీ కష్టాలను, జరిగిన నష్టాలను చూడటానికే ఇక్కడకు వచ్చాం. శాశ్వత పరిష్కారం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించాం. పంటపొలాల్లో ఇసుక మేటలు తొలగించుకునేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. పంట నష్టపరిహారం అందిస్తాం . రోడ్లు, ప్రాజెక్టులను మరమ్మతులు చేసేందుకు అధికారులు అంచనాలు రూపొందించాలని అన్నారు.

# బాధితులందరినీ ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది

-మొదటిపేజీ తరువాయి

ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. మీ కష్టాలు చూసి తగిన సాయం అందించాలన్న ఉద్దేశంతోనే తాను వచ్చానని చెప్పారు. మళ్లీ వరదలు వచ్చి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని సీఎం భరోసా ఇచ్చారు. జిల్లా అధికారులంతా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి వాస్తవ నివేదికలు రూపొందించాలని ఆదేశించారు. ఇక్కడ అమలు చేసే ప్రణాళిక రాష్ట్రమంతటికీ విస్తరించేందుకు ఉపయోగపడుతుందని, విపత్తు నిర్వహణలో కామారెడ్డి జిల్లా మోడల్‌గా నిలవాలని చెప్పారు. మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్‌లతో కలిసి సీఎం హెలికాప్టర్ ద్వారా ఏరియల్ రివ్యూ చేశారు.

### రైతులను ఓదార్చిన సీఎం

సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి ప్రత్యేక బస్సులో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. లింగంపేట మండలంలోని లింగంపల్లి కుర్దు వద్ద వరదలతో దెబ్బతిన్న వంతెనను, బూరుగిద్ద వద్ద కొట్టుకుపోయిన పంటలను పరిశీలించి రైతులను ఓదార్చారు. అక్కడి నుంచి కామారెడ్డి పట్టణంలో ముంపునకు గురైన జీఆర్ కాలనీకి వెళ్లి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. ఇప్పటికే ప్రభుత్వపరంగా సాయం అందించామని, ఫార్మా, బీడీ కంపెనీల ద్వారా పిల్లల అవసరాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సమీకృత కలెక్టరేట్‌లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ సురేష్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, మదన్మోహన్‌రావ్, లక్ష్మీకాంతరావ్, భూపతిరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌తో వరద నష్టంపై సుదీర్ఘంగా సమీక్షించారు. వరద నష్టంపై కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. నివేదికలు మార్గదర్శకాలకు లోబడి ఉంటేనే కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ సాయం తీసుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. లేకపోతే మన ప్రతిపాదనలు తిరస్కారానికి గురై మొత్తం భారం రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతుందన్నారు. వరదలతో మైనర్, మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయని, పోచారం ప్రాజెక్టు వరదలకు తట్టుకుని నిలబడిందని, తక్షణమే మరమ్మతులు చేశామన్నారు. అంతకుముందు తాడ్వాయి మండలం ఎర్రాపహాడ్ శివారులోని హెలిపాడ్ వద్ద దిగిన రేవంత్‌రెడ్డికి షబ్బీర్‌అలీ, జిల్లా కలెక్టర్ సంగ్వాన్ స్వాగతం పలికారు.

### పక్షం రోజుల్లో పూర్తి స్థాయిలో రివ్యూ

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు సంబంధించి పదిహేను రోజుల్లో పూర్తి స్థాయిలో రివ్యూ చేస్తానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ లోపు అధికారులు క్షేత్రస్థాయిలో తిరిగి జరిగిన నష్టాలపై సరైన నివేదిక రూపొందించాలన్నారు. అలాగే, శాశ్వత పరిష్కారం చూపడానికి అయ్యే వ్యయానికి సంబంధించిన నివేదికలు కూడా తయారు చేయాలని ఆదేశించారు. వారం రోజుల్లో రెండు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులతో కలిసి మంత్రి సీతక్క సమీక్ష చేస్తారని, ఆ లోపు నివేదికలు రూపొందించాలన్నారు. ఆ తరువాత తాను అందరితో కలిసి సమీక్ష చేస్తానని తెలిపారు. వరదలతో ఇసుక మేటలు వేసిన పొలాలను సరి చేయడానికి అధికారులంతా సమన్వయం చేసుకుని ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

### యూరియా పంపిణీలో మార్పులు చేయాలి

సహకార సంఘంలోనే యూరియా పంపిణీ చేయడం వల్ల వేలాది మంది రైతులు రావడం, వారికి సరిపోవడం లేదంటూ నెగెటివ్ ప్రచారం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అలాకాకుండా రెండు మూడు గ్రామాలకు ఒక కేంద్రాన్ని తెరిచి అక్కడి రైతులకు అక్కడే యూరియా పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారుల మధ్య సరైన సమన్వయం, సరైన ప్రణాళిక లేకపోవడంతో ప్రభుత్వం బద్నాం అవుతోందన్నారు. ఆస్పత్రుల్లో వైద్యుల హాజరుకోసం ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం అమలు చేయాలని వైద్యశాఖ అధికారులను సీఎం ఆదేశించారు. వైద్యులు ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు పోతున్నారో తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

### కొడంగల్‌తో సమానంగా కామారెడ్డి

కామారెడ్డి నియోజక వర్గాన్ని కొడంగల్‌తో సమానంగా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాష్ట్రంలోని 119 నియోజక వర్గాలు చూడాలి కాబట్టి ప్రజలు స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డికి చెబితే తనకు చెప్పినట్టేనని, ఆయన సహకారంతో కామారెడ్డిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. జిల్లాలో వరదల కారణంగా దెబ్బతిన్న చెరువులను, రోడ్లను పునరుద్ధరిస్తామని భరోసా ఇచ్చారు. ఇళ్లు కూలిపోయిన పేదలకు ప్రత్యేక కోటా కింద ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల సాయం అందిస్తున్నామని, అలాగే పశువులు చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకుంటామని చెప్పారు.

# కవిత హడావిడేనా

**హైదరాబాద్ :** కల్వకుంట్ల కవిత ఇక బయటకు వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. అయితే ఆమె భవిష్యత్ ప్రణాళిక మాత్రం కొత్త పార్టీ అన్నది మాత్రం అర్థమవుతుంది. బీఆర్ఎస్ నాయకత్వం తనపై సస్పెన్షన్ వేటు వేయడాన్ని కవిత జీర్ణించుకోలేకపోతున్నారు. తన తండ్రి చుట్టూ దయ్యాలున్నాయని, తన తండ్రి దేవుడని అన్నప్పటికీ కేసీఆర్ కుమార్తె విషయంలో వెనక్కు తగ్గలేదు. పార్టీ కోసం కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేశారు. అసలే తనకు పార్టీలో జరుగుతున్న అన్యాయానికి రగిలిపోతున్న కవిత సస్పెన్షన్ తో మరింతగా రగిలిపోతున్నట్లే ఉంది. అందుకే కవిత పార్టీకి గుడ్ బై చెప్పాలని నిర్ణయించుకుంది. దీంతో పాటు పార్టీ తనకు ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి కూడా త్యజించి జనంలోకి వెళ్లేందుకు సిద్ధమయినట్లు కనిపిస్తుంది.. కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్ పై యుద్ధం కాకుండా, బీఆర్ఎస్ పార్టీ నేతలపైనే వార్ ప్రకటించేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. ఇప్పటికిప్పుడు కాకపోయినా కవిత కొత్త పార్టీ ప్రకటించే అవకాశాలను ఎవరూ కొట్టిపారేయలేరు. తన తండ్రి కేసీఆర్ తనపై సస్పెన్షన్ నిర్ణయాన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్నారని ఆమెకు తెలుసు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి సీబీఐ విచారణతో చికాకులో ఉన్న పెద్దాయనను కవిత మరింత చికాకు పెట్టినట్లయింది. అయితే కవిత చాలా రోజులుగా పార్టీపైన, నేతలపైన విమర్శలు చేసినా కేసీఆర్ ఓపిక పట్టారు. పెద్దగా పట్టించుకోనట్లు వదిలేశారు. అయితే కాళేశ్వరం విషయంలో కవిత చేసిన కామెంట్స్ ఆయననే ఇబ్బంది పెట్టాయి. కనీసం బంధువులని లేకుండా, పార్టీలో తనకు ముఖ్యులని తెలిసినా కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలతో ఆయన ఇబ్బంది పడ్డారు. అందుకే ఆయన తన భార్యతోనూ చర్చించారు. కుమార్తె అని చూస్తూ ఊరుకుంటే రానున్న ఎన్నికలకు ముందు మరింత మంది నేతలు రెచ్చిపోయే అవకాశాలు లేకపోలేదు. అందుకే కవితను సస్పెండ్ చేసి ఆమె భవిష్యత్ లో చేసే విమర్శలకు ప్రాధాన్యత లేకుండా ప్రస్తుతానికి అయితే చేయగలిగారు. కవిత ఇప్పుడు ఏం మాట్లాడినా ప్రజలు పెద్దగా పట్టించుకోరు. అయితే ఒకటి మాత్రం నిజం. ఏపీలో వైఎస్ షర్మిలను ఎవరూ పట్టించుకునే వారు లేరు. తొలినాళ్లలో ఉన్న క్రేజ్ రానురాను తగ్గిపోయింది. కవిత విషయంలోనూ అదే జరుగుతుంది. సొంత పార్టీ పెట్టినా కల్వకుంట్ల కవిత చేతులు కాల్చుకోవడం తప్ప మరొక ప్రయోజనం ఉండదన్నది వాస్తవం. మరి కవిత తీసుకునే



నిర్ణయం ఆమెకే వదిలేసిన్నా.. రాజకీయంగా ఏదో ఒకరోజు మళ్లీ కారు ఎక్కాల్సిందేనని చెప్పక తప్పదు.

### సెంటిమెంట్ జోడిస్తూ..

కవిత మీడియా సమావేశాన్ని పరిశీలించినప్పుడు ఒక విషయం స్పష్టంగా అర్థమవుతుంది. తనకు తండ్రి కేసీఆర్, సోదరుడు కేటీఆర్ లపై ఎటువంటి వ్యతిరేకం లేదని చెప్పకనే చెప్పారు. కేసీఆర్, కేటీఆర్ లు మంచోళ్లేనని, కానీ ఆయన పక్కన ఉండి చెడగొడుతుంది హరీశ్ రావు, సంతోష్ రావులు మాత్రమేనని అన్నారు. కేటీఆర్ ను ఓడించడానికి హరీశ్ రావు అరవై లక్ష రూపాయలు సిరిసిల్ల నియోజకవర్గానికి పంపారని తెలిపారు. అలాగే కేసీఆర్ ను ఓడించడానికి కూడా హరీశ్ రావు ప్రయత్నించారని తెలిపారు. అదే సమయంలో దుబ్బాక ఉప ఎన్నికల్లో ఓటమికి కూడా హరీశ్ రావు కారణమని ఆమె చెప్పారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా హరీశ్ రావు కారణమని కల్వకుంట్ల కవిత తెలిపారు. ఎన్ని జన్మల పుణ్యముంటే తనకు కేసీఆర్ లాంటి తండ్రి ఉంటారని కూడా సెంటిమెట్ తో కొట్టారు. హరీశ్ రావు, సంతోష్ రావులు గత కొన్నేళ్ల నుంచి తనపై కుట్రలు చేస్తూ వస్తున్నారని, వాళ్లిద్దరూ రేవంత్ రెడ్డి తో ఏకమై తనను బయటకు పంపేందుకు కూడా కుట్రలు పన్నింది వాళ్లేనని స్పష్టంగా చెప్పారు. వ్యక్తిగత లబ్ది పొందేవాళ్లు తాము ముగ్గురం కలసి ఉండొద్దని భావించి మొదటి అడుగులో తనను పార్టీ నుంచి బయటకు పంపారని అన్నారు. తనకు తొలిసారిగా ఆరడుగుల బుల్లెట్ తాకిందని, తర్వాత రామన్నను, తర్వాత కేసీఆర్ ను కూడా తాకే అవకాశం లేకపోలేదని కవిత తెలిపారు. తాను, కేటీఆర్ లు తెలంగాణ ఉద్యమం సమయంలో తండ్రి పడుతున్న కష్టాన్ని చూసి ఆయన వెంట నడిచామన్నారు. తమ కుటుంబం విచ్ఛిన్నమైతే వారు బాగుపడతారని భావించి ఉండవచ్చు అని అన్నారు.కేసీఆర్ కు కూడా కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. మీ చుట్టూ ఏం జరుగుతుందో ఒక్కసారి చూసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకోవడానికి కుట్రలో భాగంగానే తనపై ఈ నిర్ణయం తీసుకునేలా కేసీఆర్ పై వత్తిడి తెచ్చారన్నారు. కవిత మీడియా సమావేశం చూసిన వారికి ఎవరికైనా.. తండ్రి కేసీఆర్ ను దూరం చేయాలని భావించడం లేదు. అలాగే సోదరుడు కేటీఆర్ కు, తనకు ఏ మాత్రం విభేదాలు లేవని కూడా ఆమె నేరుగానే చెప్పారు. తన కుటుంబం బాగుండాలని కోరుకుంటున్నానని చెబుతూ పార్టీలో అగ్రనేతలైన కేసీఆర్, కేటీఆర్ లను ఆకట్టుకునే ప్రయత్నం కవిత మీడియా సమావేశంలో కనపడిందని చెప్పాలి. హరీశ్ రావు, సంతోష్ రావు లను మాత్రమే ఆమె లక్ష్యంగా చేసుకుని మాట్లాడారు.

# రూ.26.49 కోట్లతో మహబూబాబాద్ రైల్వేస్టేషన్ రీడెవలప్‌మెంట్

**వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్ భారత్ పథకంతో దేశంలో రైల్వే స్టేషన్ల రూపురేఖలు మారిపోతున్నాయి. కొన్ని రైల్వేస్టేషన్ల అభివృద్ధి చూస్తే ఇది రైల్వేస్టేషనా, లేక విమానాశ్రయమా అనే తరహాలో అప్‌గ్రేడ్ చేస్తున్నారు. అందుకోసం కొన్ని రోజులపాటు రైల్వేస్టేషన్లకు కొన్ని రైళ్లను దారిమళ్లించడం లాంటివి చేశారు. తెలంగాణలో సికింద్రాబాద్, బేగంపేట, కరీంనగర్, మహబూబాబ్ రైల్వే స్టేషన్లను అమృత్‌భారత్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది.త్వరలోనే మహబూబాబాద్ రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుంది. రూ.26.49 కోట్ల వ్యయంతో చేపట్టిన మహబూబాబాద్ రైల్వేస్టేషన్ పనులు దాదాపు పూర్తయ్యాయని కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సౌకర్యాలతో ఈ రైల్వే స్టేషన్ త్వరలోనే ప్రారంభించనున్నారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్ బిల్డింగ్, వెయిటింగ్‌హాల్ పనులు, కవర్ ఓవర్ ప్లాట్‌ఫాం పనులు పూర్తయ్యాయని తెలిపారు.ఓవరాల్ గా చూస్తే 92 శాతం మేర పని పూర్తయిందని, అత్యాధునిక సౌకర్యాలతో సిద్ధమవుతోందన్నారు. మహబూబాబాద్ రైల్వేస్టేషన్ ఫొటోల్ని కిషన్ రెడ్డి విడుదల చేశారు. తెలంగాణలో రైల్వే సదుపాయాల కల్పనకు కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు తగిన నిధులు అందించి రైల్వే స్టేషన్ల అప్‌గ్రేడేషన్ చేస్తున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారుదేశంలోని




రైల్వేస్టేషన్లను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన దీర్ఘకాలిక ప్రణాళికనే ఈ 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' అని చెప్పవచ్చు. ఈ పథకం కింద దేశంలోని కొన్ని రైల్వేస్టేషన్లను ఎంపిక చేసి దశలవారీగా ఒక్కో స్టేషన్‌కు ప్రత్యేక ప్రణాళికలు తయారు చేసి, పునరాభివృద్ధి పనులు చేపడుతున్నారు. గతంలో కంటే రైల్వేస్టేషన్లను మరింత అందంగా, పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉండేలా మార్చడమే దీని లక్ష్యం.రైల్వే స్టేషన్‌లోకి ప్రవేశం, నిష్క్రమణ మార్గాల మెరుగుదల, విశాలమైన వెయిటింగ్ హాళ్లు, పరిశుభ్రమైన ప్లాట్‌ఫారమ్‌లు, మరుగుదొడ్లు, రైల్వేస్టేషన్ పైకప్పులు వంటివి పునరుద్ధరిస్తారు.రైల్వే స్టేషన్లకు దగ్గర్లో ఉన్న నగరాలను కలుపుతూ స్టేషన్ బిల్డింగ్ అప్‌గ్రేడ్ చేస్తారు. ఈ రైల్వేస్టేషన్లను బస్సులు, ఇతర రవాణా వ్యవస్థలతో అనుసంధానం చేస్తారు. అవసరమైన చోట లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేస్తారు. ఉచిత వై-ఫై సదుపాయం, మెరుగైన సమాచార వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నారు. అవసరమైన రైల్వే స్టేషన్లలో ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి పథకం కింద స్థానిక ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించారు. ఫుడ్ కోర్టులు, ఆట స్థలాలు వంటివి ఏర్పాటు చేస్తారు. స్టేషన్ సమీపంలో రోడ్లను వెడల్పు చేయడం, అవసరం లేని నిర్మాణాలు ఉంటే తొలగించడం, ప్రత్యేక పాదచారుల మార్గాలు , మెరుగైన పార్కింగ్, బెస్ట్ లైటింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నారు. బ్రెయిలీ సంకేతాలు, స్పర్శతో గుర్తించదగిన మార్గాలు, లిఫ్టులు, ర్యాంప్‌లు వంటి సదుపాయాలతో దివ్యాంగులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నారు.

## వరద సాయం రూ.16,732 కోట్లివ్వండి

-మొదటిపేజీ తరువాయి

అందజేశారు. ఆగస్టు 25 నుంచి 28వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిశాయని.. కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ విధ్వంసం జరిగిందని తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం రూ.5,018 కోట్ల మేర నష్టం జరిగిందని వివరించారు. గతేడాది ఖమ్మంతోపాటు పరిసర జిల్లాల్లో భారీవర్షాల కారణంగా రూ.11,713 కోట్ల మేరకు నష్టం వాటిల్లగా, అప్పుడే దీనికి సంబంధించిన నష్ట అంచనా నివేదికను కేంద్రానికి పంపామని గుర్తుచేశారు. ఈ రెండేళ్లకు కలిపి రూ.16,732 కోట్ల సాయాన్ని తక్షణమే అందించాలని కోరారు.

### ఇంటిగ్రేటెడ్ స్కూల్స్‌కు నిధులివ్వండి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో ఆమె కార్యాలయంలో గురువారం కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో విద్యా నాణ్యత, పిల్లల పోషకాహారం అనే రెండు సవాళ్లను పరిష్కరించడానికి ప్రవేశపెట్టిందే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రోగ్రాం అని వివరించారు. 105 అత్యాధునిక రెసిడెన్షియల్ క్యాంపస్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని తెలిపారు. ఈ సమగ్ర విద్యా విధానం కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశామని చెప్పారు.

### గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వండి

రూరల్ రోడ్ కనెక్టివిటీ ప్రోగ్రాం కింద ఖమ్మంలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.110 కోట్లు ఇవ్వాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కోరారు. ఢిల్లీలో గురువారం పెమ్మసానితో తుమ్మల భేటీ అయ్యారు. ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో గిరిజనులు అధికంగా నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో సిమెంట్ కాంక్రీట్ డ్రైనేజింగ్ నెట్‌వర్క్ నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని తుమ్మల మీడియాకు వెల్లడించారు.

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దు

కేంద్ర హెూంమంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయింది. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆయన ఈ నెల 6న నగరానికి రావాల్సి ఉండగా, కొన్ని అత్యవసర కార్యక్రమాల కారణంగా ఈ పర్యటన వాయిదా పడినట్లు సమాచారం. ఉపరాష్ట్రపతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయన పార్లమెంటు సభ్యులతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో అమిత్ షా హైదరాబాద్ పర్యటన రద్దయినట్టు తెలుస్తోంది. ఇదివరకే అమిత్ షా పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ వెలువడినప్పటికీ, చివరి క్షణంలో ఈ మార్పు చోటుచేసుకుంది. ఆయన రాక కోసం ఎదురుచూస్తున్న స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలకు ఇది నిరాశ కలిగించింది.

## సర్వం సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

వినాయక నిమజ్జనం 6వ తేదీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జనం మధ్యాహ్నం 1:30 గంటలోపు పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నట్లు వెల్లడించారు.

### రోడ్డు సేఫ్టీ డ్రైవ్..

నగరంలో వినాయక నిమజ్జనాల నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు కూడా అలర్ట్ అయ్యారు. భారీ వర్షాలకు నగరంలోని పలుప్రాంతాల్లో రహదారులు గుంతలమయంగా మారిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు రోడ్డు సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. డే అండ్ నైట్ రోడ్ల మరమ్మతు పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికీ 11,442 గుంతలను పూడ్చి వేసినట్లు స్పష్టం చేశారు. రేపు(శుక్రవారం) అర్ధరాత్రి వరకు నగర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులు పూర్తి చేయాలని సిబ్బందికి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## తమకు బీఆర్ఎస్‌కు ఎలాంటి స్నేహం లేదు

-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరంపై ఘోష్ కమిషన్ వేసింది శిక్షించేందుకు కాదని తెలిపారు. కేవలం అక్కడ జరిగిన అక్రమాలను తెలుసుకునేందుకు అని పేర్కొన్నారు. నిజంగా అక్రమాలు జరిగితే.. దోషులను శిక్షించేందుకు మాత్రమే కేసును సీబీఐకి అప్పగించామని ఆయన చెప్పుకొచ్చారు. కేసు విషయంలో చేతకాకపోతే.. వారికి అప్పగిస్తే 48 గంటల్లో తెలుస్తామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారని గుర్తు చేశారు. మరి ఇంత కాలం బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. నిజాలు ఎప్పటికైనా బయటకు రాక తప్పదని ఆయన నొక్కిచెప్పారు.

## ఆచితూచి కవిత అడుగులు

-మొదటిపేజీ తరువాయి


శాసనమండలి సభ్యత్వానికి కవిత రాజీనామా చేస్తారని ముందుగా ఊహించిందే. అయితే ఇందులో అసలైన సంచలనం ఏంటంటే.. పార్టీ పేరును కవిత ప్రకటించకపోవడం.. బుధవారం నాటి విలేకరుల సమావేశంలో కవిత తన రాజకీయ పార్టీ పేరును ప్రకటిస్తారని.. తన రాజకీయ కార్య క్షేత్రాన్ని వివరిస్తారని అందరూ అనుకున్నారు. కానీ అలా కాకుండా కవిత పార్టీ విషయంలో.. తన రాజకీయ విషయంలో ఇప్పటికీ సస్పెన్స్ కొనసాగిస్తూనే ఉన్నారు. కాకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఆమె కార్యక్రమాలు నిర్వహిస్తారని కార్యకర్తలు చెబుతున్నారు. భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేసినప్పటికీ.. శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేసినప్పటికీ చివర్లో జై తెలంగాణ.. జై కేసీఆర్ అంటూ ఆమె నినాదాలు చేశారుఈ ప్రకారం చూసుకుంటే ఆమె పార్టీ ఏర్పాటు విషయంలో కాస్త నిదానాన్ని పాటించే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు కొన్ని విషయాలలో వేచి చూసే ధోరణి ప్రదర్శిస్తుందని సమాచారం. కొద్దిరోజుల పాటు నిశ్శబ్దంగా ఉండి.. జాగృతి ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి.. ఆ తర్వాత దీపావళి నాటికి రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తారని ఆమె అనుచరులు అంటున్నారు. ఒకవేళ అదే గనుక నిజమైతే.. ఈలోపు పార్టీ అధిష్టానం ఆమె మీద ఉన్న ఆగ్రహాన్ని తగ్గించుకుంటే.. మళ్లీ భారత రాష్ట్ర సమితి కండువాను కవిత కప్పుకుంటారని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. ఏది ఏమైనప్పటికీ రాజకీయ పార్టీ పేరును ప్రకటించకుండా.. తన రాజకీయ క్షేత్రాన్ని వెల్లడించకుండా కవిత సస్పెన్స్ కొనసాగిస్తున్నారు. అయితే ఇది ఎక్కడ వరకు వెళ్తుంది.. ఎంతవరకు దారి తీస్తుంది.. అనే ప్రశ్నలకు మాత్రం త్వరలోనే సమాధానం లభిస్తుందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## గుత్తా రాజకీయ ప్రేమలేఖలు

**నల్గొండ :** నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్‌రెడ్డి ముద్ర. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాల్లో గుత్తా సుఖేందర్ రెడ్డి సీనియర్ నేతగా ఉన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన గుత్తా సుఖేందర్ రెడ్డి.. రాజకీయాల్లో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. మూడుసార్లు ఎంపీగా, రెండోసారి శాసనమండలి సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన రాజ్యాంగ బద్ధమైన శాసనమండలి చైర్మన్ గా కొనసాగుతున్నారు. నిత్యం ప్రజాజీవితంలో ఉండేందుకే ఇష్టపడే సుఖేందర్ రెడ్డి.. ముక్కు సూటిగా వ్యవహరిస్తారని పేరుంది. పార్టీల కతీతంగా వివాదారహితుడిగా గుత్తాను నేతలు, కార్యకర్తలు అభిమానిస్తారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నప్పటికీ ఆయన ప్రజా సమస్యలపై స్పందిస్తుంటారు. అవసరమైన సందర్భాల్లో రాజకీయ వ్యాఖ్యలు చేయడంతోపాటు ప్రభుత్వానికి లేఖాస్త్రాలు సంధిస్తున్నారట. ప్రజాపాలనలో ప్రభుత్వం విమర్శలు పాలుకావొద్దని పలు సమావేశాల్లో గుత్తా పరోక్ష హెచ్చరికలు చేశారట. తన రాజకీయ వ్యాఖ్యలతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలతో సుతిమెత్తని చురకలంటిస్తున్నారట. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లోకీలక వ్యాఖ్యలు. ఉమ్మడి జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద పట్టున్న గుత్తా.. ఇరిగేషన్ ప్రాజెక్టుల రివ్యూ సమావేశాల్లో .. కీలక వ్యాఖ్యలు చేశారట. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టుకు పుట్టంగండి నుండి సాగునీటిని విడుదల చేయాలని ప్రతిపక్షాలు ఆందోళన చేశాయి.

# మీరు అంతర్గత కలహాలకు చెక్ పెడితే అధికారం మనదే

**చెన్నై:** తమిళనాడు బీజేపీలో అంతర్గత కలహాలకు చెక్ పెట్టి కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రాష్ట్ర బీజేపీ నేతలకు దిశానిర్దేశం చేశారు. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని రాష్ట్ర రాజకీయ పరిస్థితులను వివరించేందుకు అమిత్‌షాతో రాష్ట్ర బీజేపీ నేతలు న్యూఢిల్లీలో బుధవారం భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎన్డీయే కూటమిలో ఉన్న మిత్రపక్షాల సహకారంతో మరికొన్ని పార్టీలను కలుపుకుని కూటమి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై అమిత్‌షా రాష్ట్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకున్నట్లు సమాచారం. వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం అన్ని పార్టీలు ఏర్పాట్లు ముమ్మరం చేయగా, అమిత్‌షా కూడా ఇప్పటికే రెండు సార్లు రాష్ట్రానికివచ్చి అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి, కూటమిలోని మిత్రపక్షాల నేతలతో సమావేశమై కూటమి ఖరారుచేసి వెళ్లారు. అమిత్‌షా ఇచ్చి ప్రోత్సాహంతో రాష్ట్ర బీజేపీ అన్ని జిల్లాల్లో బూత్ కమిటీలను పటిష్ఠం చేసేలా తిరునల్వేలిలో తొలి మహానాడును విజయవంతంగా నిర్వహించింది. మరోవైపు అన్నాడీఎంకే-



బీజేపీ కూటమి విజయం కోసం మాజీముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటన దాదాపు 50 శాతానికి పైగా పూర్తయ్యింది.

ఈ కూటమిని ఎలాగైనా చీల్చేందుకు ఇండియా కూటమిలోని రాష్ట్రనేతలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఎన్నికల్లో ఓటు చోరీ జరుగుతోందంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన పోరాటాలకు అధికార డీఎంకే మద్దతు తెలియజేయడంతో పాటు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా బిహార్‌లో జరిగిన ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు. దీని వలన రాష్ట్రంలో బీజేపీ కూటమికి వ్యతిరేకంగా చేపడుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టడం ఎలా? కూటమిని మెజారిటీ సీట్లలో గెలిపించేందుకు వ్యవహరించాల్సిన తీరు, ఓటర్లను ఆకట్టుకునేలా సాగించాల్సిన ప్రచార యుక్తి, బూత్ కమిటీల పనితీరు.. తదితర అంశాలపై రాష్ట్ర బీజేపీ నేతలకు అమిత్‌షా మెళుకువలు నేర్పినట్లు సమాచారం. బీజేపీ నేతల్లో ఏర్పడిన అభిప్రాయభేదాలను పక్కనబెట్టి పార్టీ ఓటు బ్యాంకు పెంచే దిశగా కృషిచేయాలని బీజేపీ శ్రేణులకు ఆయన సూచనలిచ్చినట్లు తెలిసింది. అమిత్‌షా ఆహ్వానం మేరకు న్యూఢిల్లీలో జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్, మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందం౯రాజన్, సీనియర్ నాయకులు హెచ్.రాజా, కేశవ వినాయగం, బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి అరవింద్‌మేనన్, కో-ఇన్‌ఛార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు హాజరు కాగా, అన్నామలై ఈ సమావేశంలో పాల్గొనలేదని బీజేపీ వర్గాలు తెలిపాయి.

## జాతీయ రహదారి 2ను తెరిచేందుకు కుకీలు అంగీకారం..

# మణిపూర్‌లో శాంతికి ఊతం

**ఇంఫాల్:** మణిపూర్‌లోని కీలకమైన జాతీయ రహదారి-2ను తిరిగి తెరిచేందుకు కుకీలు అంగీకరించారు. ఆ రాష్ట్ర జీవనాధారమైన ఈ జాతీయ రహదారిని ప్రయాణికులు, సరుకు రవాణా కోసం తెరిచేందుకు కుకీ, జోమి తెగలకు చెందిన సామూహిక వర్గం నిర్ణయించింది. ప్రధాని మోదీ త్వరలో మణిపూర్‌ను సందర్శించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో జాతీయ రహదారి 2లో స్వేచ్ఛా కదలికలకు అనుమతిస్తామని చురాచంద్‌పూర్‌కు చెందిన కుకీ జో కౌన్సిల్ ఇచ్చిన హామీని కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురువారం ధృవీకరించింది. మణిపూర్‌లోని రెండు డజన్లకు పైగా ఉన్న కుకీ, జోమి, హ్మార్ తిరుగుబాటు గ్రూపులకు చెందిన రెండు సంయుక్త సంస్థలతో వివాదాస్పదమైన సస్పెన్షన్ ఆఫ్ ఆపరేషన్స్ (ఎస్‌వోఎస్) ఒప్పందాన్ని పునరుద్ధరించినట్లు ప్రకటించింది. కాగా, మణిపూర్ ప్రాదేశిక సమగ్రతకు భంగం వాటిల్లకుండా శాశ్వత శాంతి, స్థిరత్వాన్ని తీసుకురావడానికి చర్చల పరిష్కారం అవసరమని కుకీ తిరుగుబాటు గ్రూపులు, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం భావించాయి. ఈ నేపథ్యంలో గురువారం ఢిల్లీలో జరిగిన త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో ఈ మేరకు కొత్త ఒప్పందంపై సంతకం చేశారు. మరోవైపు కీలకమైన జాతీయ రహదారి మార్గంలో శాంతి కోసం భద్రతా దళాలతో కలిసి పనిచేస్తామని కుకీ-జో



కౌన్సిల్ పేర్కొంది. తమ శిబిరాలను సంఘర్షణ ప్రాంతాల నుంచి దూరంగా తరలించడానికి అంగీకరించింది. అలాగే సమీపంలోని సీఆర్పీఎఫ్ లేదా బీఎస్ఎఫ్ శిబిరాలకు ఆయుధాలను తరలించేందుకు కూడా ఒప్పందం కుదిరింది. దీంతో జాతుల ఘర్షణలతో అల్లాడిన మణిపూర్‌లో ఈ కొత్త ఒప్పందం శాంతికి ఊతమియ్యనున్నది.

## 'భారత్‌పై టారిఫ్ విధించకపోతే అమెరికా అంతమే'.. సుప్రీంకోర్టులో ట్రంప్

**వాషింగ్టన్:** ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ఆపి.. ఇరు దేశాల్లో మధ్య శాంతిని నెలకొల్పేందుకు తాను భారత్‌పై టారిఫ్‌లు విధించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశ సుప్రీంకోర్టుకు తెలిపారు. సుంకాలు విధించడం వల్లే దేశం ఆర్థికంగా ముందంజలో ఉంది.. లేదంటే అంతం అవుతుందని బదులిచ్చారు. భారత్‌తో పాటు ప్రపంచంలో పలు దేశాలపై 1977 ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనామిక్స్ పవర్స్ యాక్ట్ నిబంధనలకు మించి ఎక్కువ మొత్తంలో టారిఫ్‌లు విధించడాన్ని క్రిందికోర్టు తప్పుబట్టింది. దీంతో ఆ కేసు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చింది. టారిఫ్‌లపై ట్రంప్ ప్రభుత్వం తరుపున సొలిసిటర్ జనరల్ జాన్ సౌర్ తన వాదనల్ని వినిపిస్తున్నారు. తనవాదనల్లో ఉక్రెయిన్‌లో శాంతి కోసం మా ప్రయత్నాల్లో కీలకమైన అంశం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధం కొనసాగడానికి కారణం భారత్. భారత్.. రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తుంది. అమ్మకాల



ద్వారా వచ్చిన నిధుల్ని యుద్ధం కోసం ఖర్చు పెడుతున్నారు. ఇది ఏమాత్రం సమంజసం కాదు. అందుకే రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందుకుగాను భారత్‌పై సుంకాలు విధించాం. ఇప్పుడీ టారిఫ్‌ల విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గించినా ఆర్థికంగా అమెరికాకు మరింత నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. సుంకాలతో అమెరికా ధనిక దేశం. సుంకాలు లేకపోతే పేద దేశం. ఇప్పటికే దేశాలపై సుంకాల్ని ఉపసంహరించుకుంటే దేశ రక్షణ-పారిశ్రామిక రంగం బలహీనపడుతుంది. వార్షిక వాణిజ్య లోటులో 1.2 ట్రిలియన్ల డాలర్ల వరకు నష్టం వాటిల్లుతుంది. కొనసాగుతున్న విదేశీ చర్చలపై అనిశ్చితి నెలకొంటుందని' అది వాదించింది. సుంకాల కారణంగా..ఆరు ప్రధాన వాణిజ్య భాగస్వాములు, 27 యూరోపియన్ యూనియన్ దేశాలతో కుదుర్చుకున్న ఫ్రేమ్‌వర్క్ ఒప్పందాలు అమెరికాను ప్రపంచ స్థానాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొంది. ఏడాది క్రితం అమెరికా అంతమైన దేశం. మరి ఇప్పుడు.. వ్యాపారం చేస్తూ లాభాల్ని అర్జించిన దేశాలు చెల్లించే ట్రిలియన్ల డాలర్ల టారిఫ్‌ల కారణంగా.. అమెరికా మళ్ళీ అన్నీ రంగాల్లో బలమైన, ఆర్థికంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటుందని తెలిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును వాయిదా వేసింది.

## వారు జట్టు కడుతున్నారు.. సిద్ధంగా ఉండండి పెంటగాన్‌కు ట్రంప్ ఆదేశాలు

ఇంటర్నెట్‌డెస్క్: చైనా అధినేత జిన్‌పింగ్ రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ ఒకే వేదికపై కనిపించడం అమెరికా అగ్రనేత ట్రంప్‌ను కలవరపాటుకు గురిచేసింది. అవసరమైతే చైనా, రష్యాలను అడ్డుకొనేందుకు సిద్ధంగా ఉండాలని పెంటగాన్‌ను ఆయన ఆదేశించారు. అమెరికా సేనల్లో భారీస్థాయిలో మార్పులు చేయాలని సూచించారు. అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ ఓ ఛానల్‌తో మాట్లాడుతూ తనకు ట్రంప్ నుంచి ఈమేరకు ఆదేశాలు వచ్చినట్లు అంగీకరించారు. మిలిటరీలో భారీ పునర్ వ్యవస్థీకరణను చేపట్టనున్నట్లు వెల్లడించారు. అదేమీ యుద్ధం కోరుకుంటూ చేసేది కాదని వివరణ ఇచ్చారు. చైనా, రష్యా మరేదైనా దేశం విషయంలో తమ పాలసీ స్పష్టంగా ఉంటుందని పేర్కొన్నారు. నిన్న బీజింగ్‌లో విక్టరీ డే పరేడ్ సందర్భంగా చైనా ఆయుధ ప్రదర్శన అనంతరం ట్రంప్ తీవ్ర ఆరోపణలు చేశారు. చైనా, ఉత్తర కొరియా, రష్యా దేశాలు అమెరికా కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయన్నారు. కానీ, అవి ఎటువంటివో మాత్రం ఆయన వెల్లడించలేదు. చైనాను విదేశీ పాలకుల నుంచి విడిపించడంలో అమెరికా కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ఆ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమెరికన్ సైనికులను జిన్‌పింగ్ గుర్తిస్తారా, లేదా అనేది పెద్ద ప్రశ్న అని ట్రంప్ పేర్కొన్నారు.

## దీదీ ఘాటు వ్యాఖ్యలతో రణరంగంగా బెంగాల్ అసెంబ్లీ

బీజేపీ ఎమ్మెల్యేల జై శ్రీరాం నినాదాలతో, అరుపులతో, ఈడ్చివేతలతో పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ రణరంగాన్ని తలపించింది. ప్రతిపక్షంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు చేయగా.. అడ్డుకునేందుకు వాళ్లు తీవ్రంగా ప్రయత్నించారు. ఈ క్రమంలో పరిస్థితి అదుపు తప్పడంతో మార్షల్స్ సాయంతో బీజేపీ ఎమ్మెల్యేలను స్పీకర్ బయటకు పంపించేశారు. బీజేపీపై మమతా బెనర్జీ తీవ్ర విమర్శలు.. ప్రతిపక్ష బీజేపీ ఆందోళనలతో బెంగాల్ అసెంబ్లీ గురువారం అట్టుడికిపోయింది. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలస కూలీల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ టీఎంసీ ప్రభుత్వం ఓ తీర్మానం ప్రవేశపెట్టింది. అయితే ఈ తీర్మానంపై ప్రసంగిస్తూ.. సీఎం మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. బీజేపీని బెంగాల్ వ్యతిరేక పార్టీగా అభివర్ణించిన ఆమె.. ఓట్ల చోరీతో అతిపెద్ద దోపిడీకి పాల్పడిందని ఆరోపించారు. పార్లమెంట్‌లోనూ టీఎంసీ ఎంపీలను సీఐఎస్ఎఫ్ బలగాలను ఉపయోగించి ఏ విధంగా వేధించారో అంతా చూశారని అన్నారామె. బెంగాలీలను మోదీ, అమిత్ షాలు వేధిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారామె. "బీజేపీ అవినీతి పార్టీ. ఓట్ల దొంగ. అతిపెద్ద దోపిడీ పార్టీ. బీజేపీ నుంచి బెంగాల్‌ను, దేశాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉంది అని ఆమె ప్రసంగించారు. ఆ సమయంలో బీజేపీ ఎమ్మెల్యేలు "జై శ్రీరాం" నినాదాలతో ఆమె ప్రసంగానికి అడ్డు తగిలారు. దీంతో ఆమె మరింత స్వరం పెంచారు. "రాసిపెట్టుకోండి. బెంగాల్ అసెంబ్లీలో బీజేపీకి ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా పోతాడు. మీరు చేసే రాజకీయాలకు.. అధికార పీఠం నుంచి ప్రజలు మిమ్మల్ని దించేస్తారు. మోదీ షా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుప్పకూలడం ఖాయం" అని అన్నారామె. బీజేపీ ఎమ్మెల్యేల ప్రవర్తన అన్‌పార్లమెంటరీగా ఉందన్న ఆమె.. బీజేపీ పాలిత



రాష్ట్రాల్లోనే బెంగాలీలపై దాడులు జరుగుతున్నందున అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ తరుణంలో.. బీజేపీ సభ్యులు మరింతగా ఊగిపోయారు. టీఎంసీ సభ్యులతో వాగ్వాదానికి దిగడంతో ఒకరినొకరు తోసేసుకున్నారు. దీంతో.. చీఫ్ విప్ డాక్టర్ శంకర్ ఘోష్ సహా బీజేపీ ఎమ్మెల్యేలను ఇవాల్టి సెషన్ నుంచి స్పీకర్ సస్పెండ్ చేశారు. అయితే.. ఆయన బయటకు వెళ్లేందుకు నిరాకరించడంతో మార్షల్స్ సాయంతో బయటకు బలవం తంగా పంపించేశారు. ఈ క్రమంలో ఆయన స్పృహ కోల్పో వడంతో ఆస్పత్రికి తరలించారు. మరోవైపు.. ఈ పరిణామం తో ప్రతిపక్ష నేత సువేందు అధికారి హుటాహుటిన అసెంబ్లీ వద్దకు చేరుకున్నారు. మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ కేడర్‌ను గూండాలుగా అభివర్ణించారు. టీఎంసీ గూండాలు శంకర్ ఘోష్‌పై భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపించారాయాన. మమతా బెనర్జీనే అతిపెద్ద దొంగ అని అన్నారు. ఇదిలా ఉంటే.. బెంగాల్ అసెంబ్లీ స్పెషల్ సెషన్ కార్యకలాపాలకు అడ్డుతగిలారని సువేందు అధికారిని ఇదివరకే సభ నుంచి సస్పెండ్ చేశారు.

## దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభవార్త.. కొత్త జీఎస్టీ అమల్లోకి వచ్చేది అప్పుడే




**న్యూఢిల్లీ:** యూపీఏ హయాంలో ప్రజలపై పన్నుల భారం ఎక్కువగా ప్రధాని మోదీ అన్నారు. సామాన్యులపై నిత్యావసర వస్తువుల భారం తగ్గించేలా జీఎస్టీ రేట్ల స్వరూపంలో కేంద్రం కీలక మార్పులు చేసింది. ఈ తరుణంలో కొత్త జీఎస్టీ స్లాబ్‌లపై ప్రధాని మోదీ స్పందించారు. జీఎస్టీ స్లాబ్ సంస్కరణలతో అందరికి ప్రయోజనం.దేశ చరిత్రలో ఇదో మైలురాయి. జీఎస్టీ సంస్కరణలతో దేశం మరింత బలపడుతుంది. నిత్యవసర వస్తువులు తగ్గుతాయి. సమయాన్ని బట్టి సంస్కరణలు అవసరం. యూపీఏ హయాంలోనే అధిక పన్నులు. గతంతో పన్నుల రూపంలో కాంగ్రెస్ నేతలు దోచుకున్నారు. దేశ చరిత్రలో ఇదొకమైలురాయి. దేశ ప్రజల దుర్భర జీవితానికి కాంగ్రెస్ కారణం. జీఎస్టీ స్లాబుల సవరణలతో జీఎస్టీ సంస్కరణలతో దివాళి గిఫ్ట్ ఇచ్చాం అని అన్నారు.

## రాష్ట్రపతి కారుకు జీఎస్టీ మినహాయింపు?



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కాన్వాయ్‌లోకి సరికొత్త వాహనం చేరనుంది. ప్రస్తుతం ఆమె మెర్సిడెస్ బెంజ్-ఎస్600 పుల్‌మ్యాన్ లిమోజిన్‌ను వాడుతున్నారు. దీనిని సరికొత్త బీఎండబ్ల్యూ కారుతో భర్తీ చేయనున్నారు. కొత్త వాహనం ఖరీదు రూ.3.66 కోట్లు. రాష్ట్రపతి వాహనశ్రేణిని క్రమం తప్పకుండా అప్‌గ్రేడ్ చేస్తుంటారు. భద్రతా కారణలరీత్యా వీటిల్లోకి విలాసవంతమైన, కస్టమ్ బుల్లెట్ ప్రూఫ్ వాహనాలను మాత్రమే తీసుకొంటారు. అందులోభాగంగానే ఈ కొత్త కారు రానుంది. సాధారణంగా ఈ హైఎండ్ కారును ఎవరైనా దిగుమతి చేసుకొంటే భారీ పన్నులు విధిస్తారు. దీనికితోడు 28 శాతం (సరికొత్త రేట్ల ప్రకారం అయితే 40%) జీఎస్టీ లేదా ఐజీఎస్టీ విధిస్తారు. ఇక బేసిక్ కస్టమ్స్ డ్యూటీ, అదనపు సెస్సు కలిసి ధర తడిసి మోపెడవుతుంది. కానీ, దేశ రాష్ట్రపతికి అవసరమైన వాహనం కావడంతో జీఎస్టీ కౌన్సిల్ ఐజీఎస్టీ, సెస్సు నుంచి దీనికి ప్రత్యేక మినహాయింపును ప్రతిపాదించింది. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇటీవల ఆమోదముద్ర పడింది. ఇలా మినహాయింపు ఇవ్వడం చాలా అరుదు. కేవలం ప్రత్యేక కేసులు, ప్రజాప్రయోజనాలు ఉన్న సమయంలో వాణిజ్యేతర వాహనాలకు మాత్రమే ఇలాంటి మినహాయింపు లభిస్తుంటుంది. ఈ క్రమంలో రాష్ట్రపతి సెడాన్ కారును దేశ ఆస్తిగా భావిస్తారు. తాజా చర్యతో ప్రెసిడెంట్ సెక్రటేరియట్ ఎటువంటి పన్నులు చెల్లించకుండా వాహనం కొనుగోలు చేసే అవకాశం లభించింది. ప్రస్తుతం వాడుతున్న ఎస్600 పుల్‌మ్యాన్ గార్డ్ భద్రతా ఫీచర్లకు పేరున్న కారు. దీనిలో బాలిస్టిక్, హెవీ ఆర్మర్ ప్లేటింగ్, మల్టీ లేయర్ బుల్లెట్ ప్రూఫ్ గ్లాస్, సెల్ఫ్ సీలింగ్ ఇంధన ట్యాంక్, ప్రత్యేకమైన టైర్లు, ఆక్సిజన్ సప్లై సిస్టమ్ వంటివి ఉన్నాయి.

## అదేం సీక్రెట్ కాదు..



**ఇంటర్నెట్‌డెస్క్:** షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) సదస్సులో పాల్గొనేందుకు చైనా లో పర్యటించిన భారత ప్రధాని మోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్‌లు ద్వైపాక్షికంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇరువురు అధినేతలు ఒకే కారులో కొంత దూరం మాట్లాడుకుంటూ ప్రయాణించారు. ఈ క్రమంలో వారు ఏం మాట్లాడుకున్నారనే దానిపై సర్వత్రా చర్చ జరిగింది. దీనిపై తొలిసారిగా పుతిన్ స్పందించారు. చైనా పర్యటన పూర్తి చేసుకున్న పుతిన్ మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా మోదీతో కారులో జరిగిన సీక్రెట్ సంభాషణ గురించి ఓ విలేకరి ఆయన్ను ప్రశ్నించారు. దీనికి పుతిన్ బదులిస్తూ.. 'అదేం పెద్ద రహస్యం కాదు. అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో జరిగిన చర్చల గురించి మోదీకి వివరించాను' అని పేర్కొన్నారు.

కాగా.. ఉక్రెయిన్‌తో యుద్ధం ముగించే అంశంపై ట్రంప్, పుతిన్‌లు ఇటీవల అలాస్కాలో సమావేశమయిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా ఈ ఇద్దరు నేతలు కారులో ప్రయాణించారు. ఆ కారులో అమెరికా అధినేతతో జరిగిన సంభాషణ వివరాలు కూడా ఇప్పుడు పుతిన్ పంచుకున్నారు. ట్రంప్‌తో తన సంభాషణ బ్రోకెన్ ఇంగ్లీష్‌లోనే జరిగిందని తెలిపారు. తాము 30 సెకన్లు మాత్రమే మాట్లాడుకున్నామని.. ట్రంప్ ఆరోగ్యంగా ఉండటం చూసి సంతోషంగా ఉన్నానని అతనితో చెప్పినట్లు వెల్లడించారు. ఎస్‌సీవో సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. పది నిమిషాలు నిరీక్షించి మరీ.. మోదీని పుతిన్ తన కారులో తీసుకెళ్లారు. దాదాపు ముప్పావుగంటసేపు ఇరువురి నేతలు ఏకాంతంగా మాట్లాడుకున్నారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. పుతిన్‌తో కారులో ప్రయాణించిన ఫొటోను మోదీ నాడు ఎక్స్‌లో పంచుకున్నారు. తమ మధ్య చర్చలు ఎప్పుడూ వివేకంతో జరుగుతాయని, ఈసారీ అద్భుతంగా సాగాయని తెలిపారు. అమెరికా సుంకాల బాదుడు నేపథ్యంలో వీరి ద్వైపాక్షిక భేటీ తీవ్ర చర్చనీయాంశమైంది.

# సెంచరీతో కదం తొక్కిన రుతురాజ్ గైక్వాడ్



వెస్టిండీస్‌తో టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియా యువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ జాతీయ సెలక్టర్లకు సవాలు విసిరాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ సెమీ-ఫైనల్ 2లో వెస్ట్‌జోన్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న రుతురాజ్.. అద్భుతమైన సెంచరీతో చెలరేగాడు. శ్రేయస్ అయ్యర్, యశస్వి జైశ్వాల్ వంటి స్టార్ ప్లేయర్లు విఫలమైన చోట రుతురాజ్ సత్తాచాటాడు. ఆరంభంలోనే రెండు వికెట్లు కోల్పోయిన కష్టాల్లో పడిన తమ జట్టును రుతురాజ్ తన ఒంటరి పోరాటంతో ఆదుకున్నాడు. ఈ క్రమంలో సీఎస్‌కే కెప్టెన్ 131 బంతుల్లో 13 ఫోర్లతో తన సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. ఈ మహారాష్ట్ర ఆటగాడు 157 బంతుల్లో 120 పరుగులతో తన బ్యాటింగ్‌ను కొనసాగిస్తున్నాడు. 58 ఓవర్లు ముగిసే సరికి వెస్ట్ జోన్ 5 వికెట్ల నష్టానికి 237 పరుగులు చేసింది. క్రీజులో రుతుతో పాటు తనీష్ కొటియన్(26) ఉన్నాడు.

**గైక్వాడ్ టెస్టుల్లో ఎంట్రీ ఇస్తాడా?**

టీమిండియా తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేసిన రుతురాజ్ గైక్వాడ్ .. టెస్టు డెబ్యూ కోసం ఎదురు చూస్తున్నాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మంచి ట్రాక్ రికార్డు ఉన్నప్పటికి గైక్వాడ్‌కు ఒక్కసారి కూడా భారత టెస్టు జట్టులో చోటు దక్కలేదు. ఇప్పటిలో గైక్వాడ్ టెస్టుల్లో ఆడే సూచనలు కన్పించడం లేదు. ఎందుకంటే ఓపెనర్లగా కేఎల్ రాహుల్, యశస్వి జైశ్వాల్ తమ స్థానాలను సుస్థిరం చేసుకోగా.. మూడు, నాలుగు స్థానాలు ప్రస్తుతానికి ఖాళీ లేవు. మూడో స్థానంలో సాయిసుదర్శన్ వస్తుండగా.. నాలుగో ప్లేస్‌లో కెప్టెన్ శుబ్‌మన్ గిల్ బ్యాటింగ్ చేస్తున్నాడు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన సాయిసుదర్శన్, కరుణ్ నాయర్ ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. ఒకవేళ ఆ స్థానాన్ని మరో ఆటగాడికి ఇవ్వాలని సెలక్టర్లు భావిస్తే రుతురాజ్‌కు భారత టెస్టు జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితులు బట్టి సెలక్టర్లు ఎటువంటి అనుహ్య నిర్ణయాలు తీసుకోపోవచ్చు. కాగా వెస్టిండీస్-భారత్ మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆక్టోబర్ 2 నుంచి ప్రారంభం కానుంది.

# మూడు ఫార్మాట్లకూ వీడ్కోలు పలికిన వెటరన్ స్పిన్నర్



భారత వెటరన్ స్పిన్నర్ అమిత్ మిశ్రా క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఒకానొక దశలో తన స్పిన్ మ్యాజిక్‌తో టీమిండియా ప్రధాన అస్త్రంగా మారిన మిశ్రా అన్ని ఫార్మాట్ల నుంచి వైదొలుగుతున్నట్టు వెల్లడించాడు. 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు మంగళం పాడుతున్నట్టు గురువారం ప్రకటించాడీ స్పిన్ దిగ్గజం. అయితే.. ఇండియన్ ప్రీమియర్ లీగ్, దేశవాళీ క్రికెట్‌లో మాత్రం కొనసాగుతానని 42 ఏళ్ల మిశ్రా తెలిపాడు. 'అంతర్జాతీయ క్రికెట్‌లో 25 ఏళ్ల అనుభవం కలిగిన నేను ఈరోజుతో వీడ్కోలు పలకుతున్నాను. నా మొదటి ప్రేమ, తొలి గురువు, నాకెంతో సంతోషాన్నిచ్చే ఆటకు రిటైర్మెంట్ చెబుతున్నాను. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో భావోద్వేగాలు, గర్వపడిన క్షణాలు, బాధపడిన సందర్భాలు, నేర్చుకున్న విషయాలు చాలానే ఉన్నాయి. నాకు అవకాశం కల్పించినందుకు బీసీసీఐకి, హర్యానా క్రికెట్‌కు ధన్యవాదాలు. నాకు ప్రతి అడుగులో ఎంతగానో సహకరించిన కోచ్‌లు, సహాయక సిబ్బంది.. మరీ ముఖ్యంగా అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా' అని మిశ్రా పేర్కొన్నాడు. దేశవాళీలో అద్భుత ప్రదర్శనతో సెలెక్టర్ల దృష్టిలో పడిన మిశ్రా 2003లో తొలి వన్డే ఆడాడు. అయితే.. .. 2017లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. ఆ త ర్వాత నుంచి అవకాశాల కోసం ఎదురుచూసినా సెలెక్టర్ల నుంచి పిలుపు రాలేదు. దాంతో.. ఐపీఎల్, దేశవాళీ క్రికెట్‌లో కనిపిస్తున్న మిశ్రా ఇక రిటైర్మెంట్ సమయం వచ్చేసిందని భావించాడు. సినీయర్లు అశ్విన్, ఛతేశ్వర్ పూజారాలు అన్ని ఫార్మట్ల నుంచి తప్పుకున్నందున తాను కూడా అల్విదా చెప్పాలని నిర్ణయించుకున్నాడు.భారత జట్టు తరపున 22 టెస్టులు, 36 వన్డేలు, 10 టీ20లు ఆడాడీ లెగ్ స్పిన్నర్. మూడు ఫార్మాట్లలో కలిపి 156 వికెట్లు పడగొట్టాడు. 2008లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన మిశ్రా తొలి మ్యాచ్‌లోపే 5 వికెట్లతో మెరిశాడు.

**ఒకటి కాదు మూడు హ్యాట్రిక్స్**

ఐపీఎల్ విషయానికొస్తే.. ఈ మెగా టోర్నీ ప్రధాన స్పిన్నర్లలో మిశ్రా ఒకడు. ఏకంగా మూడు హ్యాట్రిక్స్‌తో చరిత్ర సృష్టించాడు. ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరఫున 2008లో, దక్కన్ ఛార్జర్స్ ప్లేయర్‌గా 2011లో, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆటగాడిగా 2013లో హ్యాట్రిక్ తీశాడు మిశ్రా. మిస్టరీ బౌలర్‌గా ముద్ర పడిన అతడు162 మ్యాచుల్లో 174 వికెట్లు తీసి అరదహో అనిపించాడు.17వ సీజన్‌లో ఈ మిస్టరీ స్పిన్నర్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

# స్పోర్ట్స్

## రెండోసారి ఆసియా కప్ బరిలో.. వసీం సారథిగా యూఏఈ స్క్వాడ్..!



ఆసియా కప్ కోసం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ బోర్డు పటిష్టమైన స్క్వాడ్‌ను ప్రకటించింది. ముహమ్మద్ వసీం సారథిగా 17 మందితో కూడిన బృందాన్ని ఎంపిక చేసింది. ముక్కోణపు సిరీస్‌కు తీసుకున్న క్రికెటర్లలో చాలామందికి మెగా టోర్నీ బెర్తు దక్కింది. అలానే సీనియర్లు మతిఉల్లాహ్ ఖాన్, లెఫ్టార్మ్ స్పిన్నర్ సిమర్జిత్ సింగ్‌లు స్క్వాడ్‌లో చోటు సంపాదించారు. వికెట్ కీపర్ ఆర్యన్ష్ శర్మకు బ్యాకప్‌గా రాహుల్ చోప్రాను తీసుకున్నారు సెలెక్టర్లు. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్ మొదలవ్వనుంది. సొంత గడ్డపై జరుగుతున్న ఈ మెగా టోర్నీలో ఆతిథ్య జట్టు గ్రూప్ ఏ లో ఉంది. లీగ్ దశ తొలిపోరులో భాగంగా సెప్టెంబర్ 10న భారత జట్టుతో ముహమ్మద్ వసీం సేన తలపడనుంది. సెప్టెంబర్ 15న ఒమన్‌ను, సెప్టెంబర్ 19న పాకిస్థాన్‌ను యూఈఏ ఢీకొట్టనుంది. ఈ ఏడాది మార్చిలో బంగ్లాదేశ్‌కు షాకిచ్చి పొట్టి సిరీస్‌ను 2-1తో కైవసం చేసుకున్న వసీం బృందం స్వదేశంలో సంచలన విజయాలతో చెలరేగాలనే కసితో ఉంది. విధ్వంసక హిట్టర్ అయిన కెప్టెన్ వసీం, టాపార్డర్ రాణిస్తే ఈ పసికూన సూపర్ 4 కు చేరినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు అంటున్నారు విశ్లేషకులు.

యూఏఈ స్క్వాడ్ : ముహమ్మద్ వసీం(కెప్టెన్), అలీసాన్ షరాఫు, ఆర్యన్ష్ శర్మ(వికెట్ కీపర్), అసిఫ్ ఖాన్, ధ్రువ్ పరాషర్, ఎథాన్ డిసౌజా, హైదర్ అలీ, హర్షిత్ కౌశిక్, జునైద్ సిద్దిఖీ, మతిఉల్లాహ్ ఖాన్, ముహమ్మద్ ఫారూఖ్, ముహమ్మద్ జవదుల్లా, ముహమ్మద్ జొహైబ్, రాహుల్ చోప్రా (వికెట్ కపర్), రొషిద్ ఖాన్, సిమర్జిత్ సింగ్, సఘిర్ ఖాన్.



## ఈ యూనిఫాం వేసుకున్న ప్రతీ ఒక్కడికి అందరూ ఫ్యామిలీనే రా..

### సస్పెన్స్‌గా అథర్వ మురళి టన్నెల్ ట్రైలర్

గద్దల కొండ గణేశ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు కోలీవుడ్ యాక్టర్ అథర్వ మురళి తెలుగులో సినిమాలో మెరిసిన ఈ టాలెంటెడ్ యాక్టర్ టెన్నెల్ సినిమా కోసం ఖాకీ చొక్కా వేసుకున్నాడు. ఈ సారి యాక్షన్ ప్యాక్‌డ్ థ్రిల్లింగ్ కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రవీంద్ర మాధవ దర్శకత్వంలో అథర్వ మురళి నటించిన తమిళ చిత్రం తెలుగులో టన్నెల్ పేరుతో విడుదల చేస్తున్నట్టు ఇప్పటికే స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ మూవీని తెలుగులో సెప్టెంబర్ 12న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తాజాగా మేకర్స్ తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. పోలీసుల బృందం సైరన్ల మోతతో టన్నెల్‌లోకి ప్రవేశించగా.. ఓ వ్యక్తి వారికి ఎదురుగా వస్తాడు. ఎవడ్రా నువ్వు అని పోలీసులు అడిగితే ఆ వ్యక్తి పిస్టోల్‌తో ఫైరింగ్ చేసే సన్నివేశాలతో షురూ అయింది ట్రైలర్. అనుమానాస్పద హత్యలు, వాటిని అథర్వ మురళి అండ్ పోలీసుల టీం ఎలా చేధించారనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్‌తో హింట్ ఇచ్చాడు డైరెక్టర్. ఈ యూనిఫాం వేసుకున్న ప్రతీ ఒక్కడికి అందరు ఫ్యామిలీనే రా అంటూ అథర్వ మురళి చెప్పున్న డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. క్రూరమైన హత్యల వెనుకున్న సైకోను పట్టుకునే పోలీసాఫీసర్‌గా అథర్వ మురళి కనిపించనున్నట్టు ట్రైలర్ హింట్ ఇచ్చేస్తుంది. ఇంతకీ అతడు ఆ సైకోను పట్టుకున్నాడా..? లేదా..? అనే సస్పెన్స్ ఎలిమెంట్స్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఈ చిత్రంలో అశ్విన్ కాకుమాను విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీని తెలుగులో లచ్చురామ్ ప్రొడక్షన్స్ ద్వారా ఏ రాజు నాయక్ విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి జస్టిన్ ప్రభాకరన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ చిత్రంలో లావణ్య త్రిపాఠి కొణిదెల హీరోయిన్‌గా నటిస్తోంది

## నెట్‌ఫ్లిక్స్‌లో శ్రద్ధా శ్రీనాథ్ కొత్త వెబ్ సిరీస్.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.!



శ్రద్ధా శ్రీనాథ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్ సిరీస్ ది గేమ్: యూ నెవర్ ప్లే అలోన్ ఈ సిరీస్‌కు రాజేష్ ఎం. సెల్వా దర్శకత్వం వహిస్తుండగా.. సంతోష్ ప్రతాప్, చాందిని, శ్యామ హరిణి, బాలా హసన్, సుభాష్ సెల్వం, వివియా సంత, ధీరజ్, మరియు హేమ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అప్లాజ్ ఎంటర్టైన్‌మెంట్ నిర్మిస్తుంది. తాజాగా ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని చిత్రబృందం ప్రకటించింది. ఈ వెబ్ సిరీస్ అక్టోబర్ 2, 2025 నుంచి తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు ప్రకటించింది. ఈ సిరీస్ ఒక గేమ్ డెవలపర్ జీవితం చుట్టూ తిరుగుతుంది. శ్రద్ధా శ్రీనాథ్ పోషించిన ఈ పాత్ర తనపై జరిగిన ఒక సామూహిక దాడి వెనుక ఉన్నవారిని కనిపెట్టడానికి ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలో ఆమెకు డిజిటల్ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను, రహస్యాలను ఈ థ్రిల్లర్ సిరీస్ చూపిస్తుంది. ఈ సిరీస్ థ్రిల్లర్‌గా మాత్రమే కాకుండా, మనం నివసించే డిజిటల్ ప్రపంచం, రహస్యాలు, మరియు మారుతున్న సంబంధాలను కూడా ప్రతిబింబిస్తుంది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.